
# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | శనివారం | 11.01.2025 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం


# అభివృద్ధి, సంక్షేమం

# మాకు రెండు కళ్లు

## 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' : సీఎం రేవంత్‌రెడ్డి



- సాగుయోగ్యమైన భూమికి మాత్రమే రైతుభరోసా
- అనర్హులకు పథకాలు అందకుండా చూడాలి
- ప్రభుత్వ పథకాలకు పూర్తి బాధ్యత మీదే
- ప్రజల్లోకి వాటిని సక్రమంగా తీసుకు వెళ్లాలి
- గ్రామసభలు నిర్వహించి పక్కగా అమలు చేయాలి
- కలెక్టర్ల సదస్సులో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

హైదరాబాద్,ప్రజాభూమి

ఈనెల 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. పథకాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని.. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు కలెక్టర్లతో జరుగుతోన్న సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తాను. అన్ని జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తా. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లించాలి. పంట వేసినా.. వేయకపోయినా.. సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా ఇవ్వాలి. అనర్హులకు ఇవ్వొద్దు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలన్నారు.. సాగు యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలి. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన మిగతా 2లో..

# ఆదివాసీలపై వరాల జల్లు..

- అధికారికంగా కొమురం భీం జయంతి.. వర్ధంతి
- ఆదివాసీలపై పెట్టిన ఉద్యమ కేసులు ఎత్తివేస్తాం...
- ఆదివాసీ విద్యార్థులకు వంద శాతం ఓవర్‌షిప్ స్కాలర్‌షిప్‌లు
- ప్రతి నాలుగు నెలలకోసారి నాయకులతో సమావేశం
- ఆదివాసీ సంఘాలు, నాయకులతో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గోండీ భాషలో బోధనపై సమగ్ర నివేదికకు ఆదేశం
- సాగుకు ఉచితంగా సోలార్ పంపు సెట్లు



హైదరాబాద్ ప్రజాభూమి:

ఆదివాసీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. ఆదివాసీ యోధుడు కొమురం భీం జయంతి.. వర్ధంతిని అధికారికంగా (స్టేట్ ఫంక్షన్‌గా) నిర్వహిస్తామని ప్రకటించారు. ఇందుకు సంబంధించి వెంటనే ఉత్తర్వుల జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆదివాసీ సంఘాలు, నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తమ ప్రాంతాల్లో రవాణా, సాగు, తాగునీటి సరఫరా, తమపై నమోదైన, నమోదవుతున్న కేసులు, విద్యా, ఉద్యోగ, ఆర్థిక సమస్యలను ఆదివాసీ నాయకులు ముఖ్యమంత్రికి సోదాహరణంగా వివరించారు. ప్రతి సమస్యను సావధానంగా విన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారు లేవనెత్తిన పలు సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపారు. మరికొన్నింటి పరిష్కారానికి సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇది తొలి సమావేశం మాత్రమేనని, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సమావేశమవుదామని ఆదివాసీ నాయకులకు సీఎం తెలిపారు. ఏడాదికి మూడు సార్లు జరిగే సమావేశాల్లో గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, రాబోయే కాలంలో పరిష్కరించుకోవాల్సిన అంశాలపై మిగతా 2లో..

# తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం

- వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తజనం
- యాదాద్రి, భద్రాద్రి, ధర్మపురిల్లో ఉత్తర ద్వారదర్శనం



2లో

# చంద్ర మండలానికి వెళ్లిన భూమ్మీద ఎలా ఉండాలో తెలియటం లేదు

- కాలుష్య కారక వాహనాలకు అవుటర్ రింగ్‌రోడ్‌కు
- స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు
- వారు క్యాంటీన్లు ఏర్పాటు చేసుకుందుకు చర్యలు
- విద్యార్థులకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలను పెంచాం
- సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,ప్రజాభూమి

హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని, చంద్ర మండలానికి వెళ్తున్నాం.. కానీ భూమిపైన ఎలా ఉండాలో మాత్రం తెలుసుకోలేకపోతున్నామని అన్నారు. సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐఐ ప్రతినిధులతో ముఖ్యమంత్రి మిగతా 2లో..



# ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థుల ప్రకటన

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి
- టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్య
- మరో అభ్యర్థిగా సర్వోత్తంరెడ్డిల పేర్లు వెల్లడి



హైదరాబాద్,ప్రజాభూమి

తెలంగాణలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. అందరి కంటే ముందుగానే మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ప్రత్యర్థి పార్టీలకు బీజేపీ షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు మిగతా 2లో...

# ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రానికి కేటీఆర్

## ఫార్ములా-ఈ కార్ రేస్ కేసుపై చర్చలు

సిద్దిపేట,ప్రజాభూమి

ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ కావడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. శుక్రవారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కేటీఆర్ భేటీ అయ్యారు. మాజీ మిగతా 2లో...



# పోలీసులకు సంక్రాంతి కానుక

## 187మందికి ఎస్ఐలుగా ప్రమోషన్

హైదరాబాద్,ప్రజాభూమి

కానిస్టేబుల్స్‌కు తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి కానుక ప్రకటించింది. 1989, 1990 బ్యాచ్ లో ఎంపికైన పోలీస్ కానిస్టేబుల్స్‌కు ప్రభుత్వం ప్రమోషన్ కల్పించింది. హైదరాబాద్ రీజియన్లోని 187 ఎఎస్‌లకు ఎస్ఐగా ప్రమోషన్ కల్పించింది. ఈ మేరకు మిగతా 2లో...



## చంద్ర మండలానికి వెళ్లిన భూమ్మిద ఎలా ఉండాలో తెలియటం లేదు

మొదటిపేజీ తరువాయి

ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కాలుష్యకారక వాహనాలను అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేయించా మన్నారు. మహిళా సంఘాలతో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, హైటెక్ సిటీ పక్కనే మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మూడున్నర ఎకరాల స్థలంలో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మహిళాభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామీణ మహిళల సాధికారత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. తెలంగాణలో ఆటో మొబైల్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించామని, మచిలీపట్నం పోర్ట్‌ను అనుసంధానం చేస్తు రోడ్లు రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రీజనల్ రింగ్ రైల్వే లైన్ మంజూరు చేయాలని ప్రధాని మోదీని కోరామని చెప్పారు. చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని, అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ప్రతి యేడాది లక్షా పదివేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారన్నారు. ఎక్కువ మంది విద్యార్థు ల్లో స్కిల్ ఉండటం లేదని, టాటా గ్రూప్‌తో కలిసి 2400 కోట్లతో రాష్ట్రంలోని ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామన్నారు. నైపుణ్యాల పెంపు కోసం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఐఎస్ బీ తరహాలో స్కిల్ యూనివర్సిటీ కోసం ఆనంద్ మహీంద్రా చైర్మన్‌గా బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ కార్పస్ ఫండ్ కోసం సీఐఐ ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సీఐఐ ప్రతినిధులు ఎప్పుడైనా వచ్చి తనను కలవచ్చు.. తమ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించుకున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచంలో హైదరాబాద్‌ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్ , దు బాయ్ వంటి నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని వివరించారు. భారతదేశంలోనే గొప్ప నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్నాం.. ఇందులో సేవారంగం మాత్రమే ఉంటుందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామని ప్రకటించారు. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకువస్తున్నామని అన్నారు. భారతదేశంలోనే ఎలక్ట్రిక్ వాహ నాలు అత్యంత వేగంగా తెలంగాణలో అమ్ముడవుతున్నాయని ముఖ్యమంత్రి వివరించారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం

హైదరాబాద్,ప్రజాభూమి

వైకుంఠ ఏకాదశి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం రాత్రి నుంచి పలు వైష్ణవాలయాలకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఆలయాలను తెరచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. ఈ రోజు విష్ణువును దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. దీంతో ఈ పుణ్య రోజున భక్తులు లక్షలాదిగా వైష్ణవాలయాలకు తరలివస్తారు. తిరుమలలో స్వామివారికి ఏకాంతంగా కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం 4.30 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించారు.భద్రాచలంలో సరిగ్గా ఉదయం 5 గంటలకు భక్తులకు సీతారామచంద్ర స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. స్వామి సేవలో తరించేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. యాదగిరిగుట్టలో స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. గరుడ వాహనంపై వాసుదేవుడి రూపంలో స్వామివారు ఉత్తర ద్వార దర్శనం ఇవ్వనున్నారు. ఇవాళ స్వామివారికి గరుడ సేవోత్సవం, తిరువీధిసేవ నిర్వహించనున్నారు. ధర్మపురి నరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.గోదావరిలో స్నానాలు ఆచరించిన భక్తులు స్వామిని దర్శించుకున్నారు. జంటనగరాల్లో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్ వెంకటేశ్వరాలయాలు, బంజారాహిల్స్ వేంకటేశ్వరాలయం, చిక్కడపల్లి, పెద్దమ్మగుడి, నానాక్‌రామ్ గూడ, ఓల్డ్ సిటీ రంగనాథ స్వామి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలు చేసారు. వేకవ జామునుంచే ఆలయాలను దర్శించుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. చిలుకూరు ఆలయానికి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థుల ప్రకటన

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిజామాబాద్–ఆదిలాబాద్– కరీంనగర్– మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరును బీజేపీ ఖరారు చేసింది. నిజామాబాద్ –అదిలాబాద్– కరీంనగర్– మెదక్–టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కోమరయ్య పేరును ప్రకటించింది. అలాగే వరంగల్– ఖమ్మం–నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డిని కాషాయం పార్టీ ప్రకటించింది. అన్ని ప్రధాన పార్టీల కంటే ముందే తమ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ.. ప్రచారంలోనూ దూకుడు పెంచేలా కసరత్తు చేస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మెరుగైన స్థానాలు సాధించడంతో ఎమ్మెల్సీ ఎన్నికలపైనా ప్రస్తుతం ఫోకస్ పెట్టింది. ముందుగానే అభ్యర్థులను ప్రకటించి ప్రజల దృష్టిని ఆకర్షించేలా చేస్తోంది. ఈ మూడు స్థానాలను సైతం కైవసం చేసుకునే దిశగా పావులు కదుపుతోంది.

## పోలీసులకు సంక్రాంతి కానుక

మొదటిపేజీ తరువాయి

డిజిపి జితేందర్‌ఆదేశాలతో ప్రమోషన్లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రీ ప్రమోషనల్ ట్రైనింగ్ పూర్తి చేసిన రోజునే ప్రమోషన్స్ ఇవ్వడంతో సిబ్బందిలో ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో పోలీస్ డిపార్ట్ మెంట్ ను పెద్దగా పట్టించుకోలేదు. కానిస్టేబుళ్ల ప్రమోషన్స్ ను నిర్లక్ష్యం చేసింది. కోర్టుల్లో కేసులున్నాయంటూ ప్రమోషన్లు ఆపేసింది. ఇతర డిపార్టమెంట్లలో తమతో పాటు జాయిన్ వారు పెద్ద పొజిషన్‌లో ఉండగా.. తాము మాత్రం ఎక్కడికక్కడే మిగిలిపోవాల్సివచ్చిందని కానిస్టేబుల్స్ బాధ పడేవారు.ఈ క్రమంలో 187 మందికి ప్రమోషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.

## ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రానికి కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

మంత్రితోపాటు బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, బాల్క సుమన్, పాడి కౌశిక్ రెడ్డి సైతం సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన ఏసీబీ విచారణకు సంబంధించిన పలు అంశాలను కేసీఆర్ దృష్టికి కేటీఆర్ తీసుకు వచ్చారు. ఏసీబీ విచారణలో అధికారులు అడిగిన ప్రశ్నలు, తాను చెప్పిన సమాధానాలను పూసగుచ్చినట్లు వివరించారు. అలాగే ఈనెల 16న ఈడీ విచారణకు హాజరుకావాల్సి ఉందని పార్టీ అధినేతకు కేటీఆర్ తెలిపారు. దీంతో ఈనెల 16న ఈడీ విచారణను ఎలా ఎదుర్కొవాలనే అంశంపై కేటీఆర్‌కు ఆయన దిశానిర్దేశర చేశారు. దాదాపు గంటన్నరపాటు జరిగిన సమావేశంలో తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలు, కేసులతోపాటు పార్టీ పరంగా తీసుకోవాల్సిన అంశాలపైనా నేతలకు కేసీఆర్ సూచనలు చేశారు.

# అభివృద్ధి, సంక్షేమం మాకు రెండు కళ్లు

మొదటిపేజీ తరువాయి



భూముల వివరాలను సేకరించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులను క్రోడీకరించుకోవాలి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవాలి. వాటిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలిపారు. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం.. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోవైపు.. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు.. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే.. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జి మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం.. ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలని తెలిపారు. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండని చెప్పారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.. జనవరి 26 తరువాత తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలను ఈనెల 26వ తేదీ నుండి అమలుచేయాలని నిర్ణయించామన్నారు. భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ.. రాష్ట్రంలోని పేదలకు మేలు చేయాలన్న భావనతో విస్తృతంగా చర్చించిన మీదటే.. ఈ పథకాలను అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే.. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని.. ఈ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికను, ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఇంఛార్జి మంత్రులు ఇందిరమ్మ కమిటీలతో చర్చించిన మీదటే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం నిర్ణయించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలను ప్రతీ గ్రామంలో ఫ్లెక్సీల ద్వారా ప్రకటించాలని అన్నారు.

ఇప్పటికే, రాష్ట్రంలో రూ.22000 కోట్ల రైతు రుణ మాఫీలను చేశాం.. ఈ వివరాలను కూడా ప్రతీ గ్రామంలో ప్రకటించాలని తెలిపారు.

ఈ నాలుగు పథకాలను సంబంధించి సవివరమైన మార్గ దర్శకులతో ఉత్తర్వులు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారులను ఎంపిక చేయాలి.. ఈ పథకాలపై జిల్లాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

# ఆదివాసీలపై వరాల జల్లు..

మొదటిపేజీ తరువాయి



చర్చిస్తామని ఆదివాసీ నాయకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభయమిచ్చారు. సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని... ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళనలకు దిగవద్దని సీఎం సూచించారు. ఆందోళనల ఫలితంగా యువకులపై కేసులు నమోదయితే భవిష్యత్‌లో అవి వారి ఉద్యోగ అవకాశాలకు గండిపెడతాయని సీఎం తెలిపారు. ఆదివాసీలపై ఉద్యమాల సమయంలో పెట్టిన కేసులు ఎత్తివేస్తామని.. ఈవిషయంలో అవసరమైతే శాసనసభలో చర్చపెట్టి తీర్మానం చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తాను పీసీసీ అధ్యక్షునిగా అయిన తర్వాత తొలి సమావేశం ఇంద్రవెల్లిలోనే పెట్టానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివాసీ నాయకులకు గుర్తు చేశారు. నాటి సమావేశంలో తన దృష్టికి వచ్చిన ఇంద్రవెల్లి అమరుల స్మృతివనం ఏర్పాటు, అమరుల కుటుంబాలకు ఇళ్ల మంజూరు వంటి వాటిని అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేశామని సీఎం తెలిపారు. రాజకీయాలపరంగా ఆదివాసీలకు అన్యాయం చోటుచేసుకుండా చూస్తున్నామని, సీతక్కను ఆదిలాబాద్ జిల్లాకు ఇన్‌ఛార్జిగా మంత్రిగా పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు.

### ఆదివాసీ విద్యార్థులకు ప్రత్యేక స్టడీ సర్కిల్...

ఆదివాసీ విద్యార్థుల విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇందులో భాగంగా ఆదివాసీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్టడీ సర్కిల్‌కు అవసరమైన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఆదివాసీ విద్యార్థులందరికీ ఓవర్‌షిప్ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ దరఖాస్తుల వివరాలను వెంటనే మంత్రి సీతక్కకు అందజేయాలని సీఎం ఆదివాసీ నాయకులకు సూచించారు. విద్యార్థులకు గోండీ భాషలో ప్రాథమిక విద్యను బోధించడానికి అవసరమైన ప్రణాళికపై అధ్యయనం చేసి నివేదిక సమర్పిం చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉట్నూరు, భద్రాచలంలోని ట్రైబల్ బీఈడీ కళాశాలల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆదివాసీ విద్యార్థులకు స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని, వారికి వసతి కల్పిస్తామని సీఎం తెలిపారు. ఏజెన్సీలోని ఐటీఐలను ఏటీసీలుగా మార్చుతున్నామని, వాటిలో ఆదివాసీ విద్యార్థులు చేరేలా ఆదివాసీ పెద్దలు, విద్యావంతులు ప్రోత్సహించాలని సీఎం సూచించారు.

### - ఆర్థికాభివృద్ధిపై దృష్టి పెడతాం....

ఆదివాసీల ఆర్థికాభివృద్ధికి అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేల కోటా కింద ఇచ్చే ఇళ్లతో సంబంధం లేకుండా ఆదివాసులకు సీఎం కోటా కింద ప్రత్యేకంగా ఇళ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. జనాభా ప్రాతిపదికన ఈ ఇళ్లు ఇచ్చేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. నాన్ ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీలకు ఇళ్లు కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఆదివాసీ రైతులకు ఉచితంగా సోలార్ మోటార్లు (వంద శాతం రాయితీ) అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందిర జలప్రభ కింద ఉచితంగా బోర్లు వేసే అంశంపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సీఎం అధికారులకు సూచించారు. ఉచితంగా సోలార్ పంపుసెట్లతో పాటు ఇళ్లకు సోలార్ ద్వారా విద్యుత్ అందించేందుకు ప్రయత్నిస్తామని సీఎం చెప్పారు. ఆదివాసీ గూడేల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని... ఇందుకోసం ఐటీడీఏల పరిధిలో వెంటనే స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

### - కేస్లాపూర్ జాతరకు నిధులు

కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివాసీలకు ఎంతో కీలకమైన రాయి సెంటర్లకు భవనాల నిర్మాణం చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాయి సెంటర్ల నిర్మాణం, అందుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలు, ఎన్ని భవనాలు అవసరమనే దానిపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆయా భవనాలు ఎలా ఉండాలనే దానిపై పంచాయతీరాజ్ శాఖ నుంచి నమూనాలు తయారు చేయించాలని మంత్రి సీతక్కకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్

### - 23 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్

హైదరాబాద్,ప్రజాభూమి




హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్లో భాగంగా రూ. 5.29 కోట్ల మోసాలకు పాల్పడ్డ 23 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు పోలీసులు. ఈ సైబర్ చీటర్స్ ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఉంటూ సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు పోలీసులు. తెలంగాణలో వీరిపై 30 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు పోలీసులు. పోలీసులు అరెస్ట్ చేసిన కేటుగాళ్లు దేశవ్యాప్తంగా 328 కేసుల్లో నిందితులుగా ఉన్నారని.. ఇన్వెస్ట్మెంట్, డిజిటల్ అరెస్ట్, ట్రేడింగ్, ఏపీకే, జాబ్ ఫ్రాడ్ కేసుల్లో మోసాలకు పాల్పడ్డట్లు తెలిపారు పోలీసులు. 70 ఏళ్ళ బాధిత వృద్ధుడు మొబైల్ హ్యాక్ అయ్యి రూ1.9 కోట్లు మోసపోయాయని ఫిర్యాదు చేయగా.. ఈ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు పోలీసులు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం అంటూ మొబైల్ కి వచ్చే మెసేజ్ లలో ఉన్న లింకులను ఎట్టి పరిస్థితిలో క్లిక్ చేయొద్దని.. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేసి ఓటీపీలు వంటి కీలక సమాచారాన్ని ఇవ్వొద్దని సూచించారు పోలీసులు.

## టిక్కెట్ల పెంపునకు ఓకే.. స్పెషల్ షోలకు మాత్రం నో

### - హైకోర్టు ఆదేశాలతో ఆదేశాలు సవరించిన ప్రభుత్వం

అమరావతి,ప్రజాభూమి



సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకులకు వినోదాన్ని పంచడానికి తెలుగు సినిమాలు సిద్ధమ య్యాయి. ఇప్పటికే రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' థియేటర్‌లో సందడి చేస్తుండగా, బాలకృష్ణ 'డాకు మహారాజ్' జనక్రాంతికి వస్తున్నాం' జనవరి 14న విడుదల కానున్నాయి. ఈ క్రమ ంలో అదనపు షోలపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. హైకోర్టు తీర్పు ఆధారంగా ఈ మేరకు మెమో విడుదల చేసింది. 'గేమ్ ఛేంజర్', 'డాకు మహారాజ్' సినిమా టికెట్ ధరల పెంపు, అదనపు షోలకు సంబంధించి వివరణ ఇచ్చింది. ఈ నెల 4న ఇచ్చిన మెమో కేవలం టికెట్ ధరలకు సంబంధించింది మాత్రమేనని స్పష్టం చేసింది. సరైన పోలీసు భద్రత లేకుండా థియేటర్లకు వచ్చే జనాన్ని నియంత్రించటం కష్టమని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొన్న సంగతి తెలిసిందే. దీంతో ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు అర్ధరాత్రి 1 గంట, తెల్లవారుజామున 4 గంటలకు అదనపు షోలకు అనుమతి నిరాకరించింది. ఉత్తర్వుల ప్రకారం 10 రోజుల పాటు రోజుకు 5 షోలకు మించకుండా ప్రదర్శించుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఐదు ప్రదర్శనల్లోనే ఒకటి బెనిఫిట్ షోగా నిర్వహించుకోవచ్చని తెలిపింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, నగర పోలీసు కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసింది.తాజాగా జారీ చేసిన మెమోతో ఇటు 'గేమ్ ఛేంజర్', అటు 'డాకు మహారాజ్'తో పాటు, 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలకు ఉదయం 4గంటల షో ప్రదర్శించడానికి అనుమతి లేదు. అంటే ఆరో షో రద్దయినట్లే. జనవరి 12న విడుదల కానున్న 'డాకు మహారాజ్' ఏపీలో కొన్ని చోట్ల ఉదయం 4గంటల షోకు టికెట్లు బుక్‌మై షోలో అందుబాటులో ఉంచారు. మరి ఆ షోల పరిస్థితి ఏంటనేది ప్రస్తుతం ప్రశ్నార్థకం. తాజా ఉత్తర్వుల ప్రకారం ఐదు షోలను మాత్రమే ప్రదర్శించనున్నారు. తాజా నిర్ణయం సంక్రాంతి సినిమాల వసూళ్లపై కచ్చితంగా ప్రభావం పడుతుందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# దేశ నిర్మాణమే మా లక్ష్యం

## - చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ

న్యూఢిల్లీ, ప్రజాభూమి



ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది. దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది. ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్అండ్టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్లైన్లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఉద్యోగుల వ్యక్తిగత జీవితాలను చిన్నచూపు చూసేలా ఆయన మాట్లాడుతున్నారని విమర్శిస్తున్నారు.

# నెక్నాంపూర్ చెరువులో ఆక్రమణల కూల్చివేత

## - అక్రమ కట్టడాలను కూల్చేసిన హైడ్రా

హైదరాబాద్, ప్రజాభూమి



నగరంలోని మణికొండలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపించింది. నెక్నాంపూర్ చెరువు బఫర్ జోన్లో ఆక్రమణలను కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. నెక్నాంపూర్ చెరువు బఫర్ జోన్లో నిర్మించిన నాలుగు విల్లాలను నేలమట్టం చేసిన హైడ్రా సిబ్బంది.. మరికొన్ని విల్లాలను కూల్చివేయడానికి సన్నద్ధమయ్యారు. అయితే నెక్నాంపూర్ చెరువును కబ్జా చేయడంతో గతంలో రెవన్యూ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులు కూల్చివేశారు. మూడు సార్లు కూల్చివేసినా మళ్లీ అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు కూల్చివేతలు సాగుతున్నాయి. అలాగే విల్లాలను నిర్మించిన బిల్డర్లపైన హైడ్రా కేసు నమోదు చేసింది. నెక్నాంపూర్ చెరువుపై అక్రమంగా నిర్మించిన దాదాపు 10కి పైగా విల్లాలను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు. గతంలో కూల్చివేతలు చేసినప్పటికీ తిరిగి నిర్మాణాలు చేయడంపై హైడ్రా అధికారులు సీరియస్ అయ్యారు. అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదులు వచ్చినటువంటి నేపథ్యంలో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా ఈరోజు కూల్చివేతలను చేపట్టింది హైడ్రా. దాదాపు నాలుగు విల్లాలను కూల్చివేసిన అధికారులు... మరో పది విల్లాలను కూల్చివేయనున్నట్లు తెలుస్తోంది. నెక్నాంపూర్ చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఈ నిర్మాణాలు వెలిశాయి. గతంలో టౌన్ ఎ÷-లానింగ్ అధికారులు, రెవన్యూ అధికారులు ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఆ తరువాత తిరిగి నిర్మాణాలు వెలిశాయి. మూడు సార్లు కూల్చివేతలు జరిగినప్పటికీ స్థానిక అధికారులను మేనేజ్ చేసుకుని అక్రమ నిర్మాణాలను చేస్తున్నారంటూ స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో నెక్నాంపూర్ చెరువులో వెలసిన అక్రమ విల్లాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం హైడ్రా కమిషన్ రంగనాథ్ అక్కడకు చేరుకుని నెక్నాంపూర్ చెరువుకు సంబంధించిన లేఅవుట్లను పరిశీలించారు. ఎంత మేరకు అక్రమాలు జరిగాయనేదానిపై పూర్తి వివరాలు సేకరించిన తర్వాత.. స్థానిక అధికారులు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఇటీవల కాలంలో హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. నగర శివారులో ఉన్న మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లపై హైడ్రా ఫోకస్ పెట్టింది. హైదరాబాద్ శివారు నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వాటిపై యాక్షన్ తీసుకోవాలని ఇప్పటికే హైడ్రా అధికారులకు హైడ్రా చీఫ్ కీలక ఆదేశాలు చేశారు. అందులో భాగంగానే మణికొండ నెక్నాంపూర్ చెరువులో వెలసిన అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది.

# ఇండియా బ్లాక్ శాశ్వతం

## - ఎన్నికల్లో పోటీ కోసం కాదు : ఫరూక్ అబ్దుల్లా



శ్రీనగర్, ప్రజాభూమి

ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ శాశ్వతమని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా అన్నారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసమే కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఇండియా' బ్లాక్లో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరస్పరం తలపడుతున్నాయి. ఈ కూటమికి చెందిన టీఎంసీ, శివసేన (యూబీటీ) వంటి పార్టీలు ఆప్కు మద్దతు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో 'ఇండియా' కూటమి ఐక్యత, మనుగడపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం లోక్సభ ఎన్నికల కోసమే అయితే ఈ కూటమిని ముగించవచ్చని ఫరూక్ అబ్దుల్లా కుమారుడు, జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా గురువారం సూచించారు. కాగా, ఈ పరిణామాల నేపథ్యంలో 'ఇండియా' కూటమి భవిష్యత్తు గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఫరూక్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఈ కూటమి శాశ్వతం. ఇది ప్రతి రోజు, ప్రతి క్షణానికి సంబంధించినది' అని అన్నారు. అయితే ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ప్రభుత్వం కేంద్రంతో పోరాటం చేయదని తెలిపారు. జమ్ముకశ్మీర్ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించిన ఆశా కార్యకర్తలు

హైదరాబాద్ ప్రజాభూమి



రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఉద్యమబాట పట్టారు. తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తల సమస్యలపై శాసనసభలో చర్చించాలని కోరుతూ.. ఈనెల జనవరి 10న ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నాలు, చేపట్టాలని ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయం ఆశా వర్కర్లు ధర్నా చేపట్టారు. ఆశాల పట్ల ప్రభుత్వ వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. అలాగే వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని ఇంటిని ముట్టడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. దీంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు, ఉద్యోగభద్రత కోసం పదిహేడేళ్లుగా పోరాడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. జాబ్చార్ట్ లేకుండా నిర్ణీత పనే కాకుండా సర్వేలకు, ఇతర పనులకు వినియోగిస్తూ శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# విశాఖ వందేభారత్కు అదనంగా నాలుగు కోచ్లు



## - సంక్రాంతి రద్దీ దృష్ట్యా రైల్వేశాఖ నిర్ణయం

హైదరాబాద్, ప్రజాభూమి

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖ-సికింద్రాబాద్-విశాఖ మధ్య రాకపోకలు సాగిస్తోన్న వందేభారత్ ఎక్స్ప్రెస్ కు అదనంగా కోచ్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు 16 కోచ్లతో నడుస్తోన్న విశాఖ-సికింద్రాబాద్-విశాఖ వందేభారత్ ఎక్స్ప్రెస్లో అదనంగా మరో 4 కోచ్లను జత చేసింది. అదనపు కోచ్లు జనవరి 11 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. మరో 4 కోచ్లు పెంచడం ద్వారా ప్రస్తుతం 1,128గా ఉన్న సీటింగ్ కెపాసిటీ 1,414కి చేరనుంది. నాలుగు కోచ్లు అదనంగా జత చేశాక ఛైర్కార్ బోగీల సంఖ్య 14 నుంచి 18కి పెరిగింది. సీటింగ్ కెపాసిటీ 1,024 నుంచి 1,336కు చేరుకుంది. ప్రస్తుతం ఉన్న రెండు ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీల సంఖ్యలో ఎలాంటి మార్పు చేయలేదు. ఈ రెండు బోగీల్లో 104 మంది ప్రయాణం చేయొచ్చు. దీంతో మొత్తం సీటింగ్ కెపాసిటీ 1,414కి చేరినట్లు అయింది.

## యాదగిరిగుట్టలో వైభవంగా

# వైకుంఠ ఏకాదశి వేడుకలు



యాదాద్రి భువనగిరి,ప్రజాభూమి

యాదగిరిగుట్టలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా యాదగిరి లక్ష్మీనరసింహా స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నారు. ఉదయం 5:15 నిమిషాలకు గరుడ వాహనంపై యాదగిరీశుడు ఉత్తరద్వార దర్శన మిచ్చారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్షపుష్పార్చన, ఆర్జిత సేవలు రద్దు చేశారు. అలాగే నేటి నుంచి ఈ నెల 15 వరకు యాదగిరిగుట్టలో అధ్యయనోత్సవాలు నిర్వహిస్తారు. 6 రోజుల పాటు అలంకార సేవల్లో లక్ష్మీనరసింహా స్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# తెలంగాణకు ఎంత మంది సీఎంలు...?

## - ట్వీటర్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ రేవంత్కు సెటైర్లు



హైదరాబాద్,ప్రజాభూమి

తెలంగాణకు ఎంత మంది సీఎంలు ఉన్నారో కాంగ్రెస్ పార్టీ గానీ, రేవంత్రెడ్డి గానీ ప్రజలకు చెప్పాలని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో ఒక ముఖ్యమంత్రిని ఎన్నుకుంటే.. ఇంకో అర డజన్ మంది ఫ్రీగా వచ్చారు..! ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్టం అని కేటీఆర్ పేర్కొన్నారు. 1ప్లస్6 ఆఫర్ సీఎం వ్యవస్థని స్వతంత్ర భారత చరిత్రలో ఎప్పుడు చూడలేదెమో అని కేటీఆర్ సెటైర్లు వేశారు. వికారాబాద్ సీఎం తిరుపతి రెడ్డికి ఇవే నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా పాలన కాబట్టి ప్రజలకి మీ అనుముల సీఎంలలో ఎవరు కావాలో ఎంచుకునే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నాను అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచన చేశారు. సీఎం ఎంపిక కోసం ఐవీఆర్ఎస్ పద్ధతి పెడితే బాగుంటుందేమో చూడండి అని రేవంత్ రెడ్డికి ఒక చిన్న విన్నపం చేస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

# నేటి నుంచి సంక్రాంతి సెలవులు

## - మళ్లీ 18వ తేదీన తెరుచుకోనున్న బడి తలుపులు



హైదరాబాద్,ప్రజాభూమి

తెలంగాణలో సంక్రాంతి పండుగ హడావుడి మొదలైంది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఎందుకంటే రేపట్నుంచి స్కూళ్లకు సంక్రాంతి సెలవులు కాబట్టి. స్కూల్ విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై పాఠశాలలకు వెళ్లారు. రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలలకు జనవరి 11 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. 18వ తేదీన పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఇక జూనియర్ కాలేజీలకు జనవరి 11 నుంచి 16 వరకు సెలవులు ప్రకటించారు. 17న పునఃప్రారంభం కానున్నాయి. సెలవు దినాల్లో ఎట్టి పరిస్థితుల్లో కూడా తరగతులు నిర్వహించకూడదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలను హెచ్చరించింది. ఇంటర్ బోర్డు నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

## - తెలంగాణకు రూ.3,637 , ఆంధ్రప్రదేశ్కు రూ.7,002 కోట్లు

న్యూఢిల్లీ,ప్రజాభూమి




దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త చెప్పింది. పన్నుల్లో వాటా కింద తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు నిధులను విడుదల చ ఏసింది. దేశంలోని 28 రాష్ట్రాలు/యూటీలకు కలి పి జనవరి నెలకు మొత్తం రూ.1,73,030 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో తెలంగాణకు రూ.3,637 కోట్లు, ఆంధ్రప్రదేశ్కు రూ.7,002 కోట్లు ఇచ్చింది. మూలధన వ్యయం, అభివృద్ధి, సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. కాగా.. గత నెల(డిసెంబర్)లో రూ. 89,086 కోట్లను పన్నుల్లో వాటా కింద రాష్ట్రాలకు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

## వరంగల్‌లో జర్నలిస్టు అరెస్టు



వరంగల్, ప్రజాభూమి

తెలంగాణలో కేసుల పరంపర కూడా కొనసాగుతూనే ఉంది. తాజాగా ఓ జర్నలిస్టును పోలీసులు అరెస్టు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీడియోలు చేస్తున్నారని జర్నలిస్టును అక్రమంగా అరెస్టు చేశారు. ఈ ఘటన వరంగల్ జిల్లాలో వెలుగు చూసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీడియోలు చేస్తున్నారని సోషల్ మీడియాలో పోస్ట్ పెడుతున్నారని గురువారం రాత్రి 11 గంటల సమయంలో జర్నలిస్ట్ రాజ్ కుమార్‌ని వర్ధన్నపేట ఏఎస్ఐ రాజు పోలీస్ స్టేషన్‌కి పిలిపించారు. రాత్రి 11:30 గంటల సమయంలో రాజకుమార్‌ని కస్టడీలోకి తీసుకుంటున్నామని, వీడియోలు తీయనియకుండా, మాట్లాడినీయకుండా కారులో ఎక్కించుకొని వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ నుండి జాఫర్ గాడ్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అక్కడి నుండి పాలకుర్తికి తీసుకెళ్తామని చెప్పిన పోలీసులు.. ఇప్పటివరకు ఏ పోలీస్ స్టేషన్లో కూడా రాజకుమార్ ఆచూకీ లేని పరిస్థితి ఉందని ఆర్జీటీవీ సిబ్బంది పేర్కొన్నారు.

## గుండెపోటుతో గని కార్మికుడి మృతి



పెద్దపల్లి,ప్రజాభూమి

సింగరేణి సంస్థ జీడికే- 2 గనిలో గుండెపోటుతో ఓ కార్మికుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నరేష్ కోల్ కట్టర్ కార్మికుడు మొదటి షిఫ్ట్ డ్యూటీకి వెళ్లాడు. ఆయనకు మాస్టర్ పడే సమయంలో గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. సకాలంలో అంబులెన్స్ రాకపోవడం వల్లనే కార్మికుడు మృతి చెందాడని కార్మికులు ఆరోపిస్తున్నారు. నరేష్ మృతిని ప్రమాద సంఘటనగా గుర్తించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నరేష్ మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన హరీశ్‌రావు



హైదరాబాద్,ప్రజాభూమి

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వైభవంగా జరుగుతుందని, ఈ పర్వదినంనా ఉత్తర ద్వారా దర్శనం ప్రత్యేకత అని అన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు ఓ శ్లోకాన్ని ట్వీట్ చేశారు.

## వైకుంఠ ద్వార దర్శనాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- అనంతపురం రేంజ్ డీఐజీ

తిరుపతి,ప్రజాభూమి

ఈ ఘటనపై తాజాగా అనంతపురం రేంజ్ డీఐజీ స్పందించారు. తిరుమల వైకుంఠ ద్వార దర్శనానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని అనంతపురం రేంజ్ డీఐజీ తెలిపారు. 2500 మంది సిబ్బందితో పది రోజులు పాటు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. తిరుపతిలో జరిగిన ఘటన పై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని.. ఊహించనిదన్నారు. భక్తుల భద్రతపై పూర్తి భరోసా పోలీసు శాఖ కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై భక్తులు వద్ద ఏమైన ఆధారాలు ఉంటే సమర్పించాలని.. దర్యాప్తు సహకరించాలని కోరారు. ఘటన జరిగిన సమయంలో 90 మంది పోలీసులు బైరాగిపట్టడా కేంద్రం వద్ద ఉన్నారని డీఐజీ తెలిపారు. గేటు తెరిచే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నారా? లేదా? అన్న దిశగా దర్యాప్తు ప్రారంభించినట్టు వెల్లడించారు.

# లొట్టపీసు కేసులో కెటిఆర్ అరెస్ట్ అయితే..?

- పార్టీని ముందుకు తీసుకెళ్లేదెవరో..
- పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ ఇదే
- పెద్దాయన ఫామ్‌హౌజ్ వీడి వస్తారా అన్నది అనుమానమే



హైదరాబాద్, ప్రజాభూమి

బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్ కుటుంబ సభ్యులు, బంధువుల పార్టీ అన్నది జగమెరిగిన సత్యం. పార్టీ అంతా కెసిఆర్, కెటిఆర్, కవితల ఆధ్వర్యంలో నడుస్తుంది. పైకి హరీష్ రావు కనిపిస్తున్నా..ఆయనది నిమిత్తమైన పాత్ర. ఆయన గగ్గోలు బ్యాచ్‌లో ఉంటారు. అందుకే కేటీఆర్‌పై కేసు నమోదు కాగానే అడ్డదిడ్డమైన వాదనలు, అరుపులతో గగ్గోలు పెట్టాలని చూశారు. మొత్తంగా గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలుగా పనిచేసి వారంతా వచ్చి తమ సానూభూతి ప్రకటించి, దారాన్ని తాడులా పేనినట్లుగా ఒక్కటి కావాలనే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో భూకంపం వచ్చిందన్న భ్రమలు కలగించే పరిస్థితి ఉన్నట్లుగా చూపిస్తున్నారు. ఈ క్రమంలో కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. ఒకవేళ కెటిఆర్ అరెస్ట్ అయితే పార్టీని ఎవరు నడిపిస్తారన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే నేరుగా హరీష్ రావు చేతిలో పగ్గాలు పెట్టడం ఆ ఇంటి పెద్దలకు ఇష్ట లేదు. కెటిఆర్ పరోక్షంలో బీఆర్ఎస్ పార్టీని ఎవరు నడిపించాలనే దానిపై కేసీఆర్ కూడా చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఫార్ములా ఈ రేస్ కేసులో ప్రభుత్వం వద్ద ఇప్పటికే అనేక బలమైన సాక్ష్యాధారాలు ఉన్నాయి. ఈ కేసు ఊరికే ముగిసేది కాదు. దర్యాప్తు జరుగుతూ పోతుంటే, మరిన్ని కొత్త విషయాలు బయటకు వచ్చేట్లున్నాయి. ఇలాంటి స్థితి కనిపిస్తున్న సందర్భంలో కేటీఆర్ చాలా అసహనానికి గురవుతున్నారని ఆయన ఎదురుదాడి విమర్శను బట్టి అర్థం చేసుకోవచ్చు. పైసా అవినీతి జరగలేదు..ప్రభుత్వ పరంగా జరగాల్సిన విచారణలో అవినీతి ఎక్కడుందని, ఇంకా గట్టిగా వాదిస్తూ.. లొట్టపీసు కేసు అని పదేపదే చెబుతు న్నారు. ఇది ఆయనలోని అసహనాన్ని బయటపెడుతున్నాది. ఆయన లాయర్లు ఇది లొట్టపీసు కేసు కదని చెప్పే ఉంటారు. పదేపదే ఇదే పదం వాడుతూ, సిఎం ర ఏవంత్ రెడ్డిని కూడా అనరాని మాటల తో విమర్శలు చేస్తూ.. తనలోని ఇకపోతేస్టేషన్‌ను బయటపెట్టుకుంటున్నారు. వందిమాగధులు చేరి, ఎంతగా ఎదురుదాడికి పూనుకున్నా ఈ లొట్టపీసు గట్టి కేసు అని ముమ్ముందు రుజువు కాబోతు న్నద నడంలో సందేహం అక్కర్లేదు. కపోతే ఈ లొట్టపీసు కేసులో 'విదేశీ కంపెనీకి పురపాలకశాఖ నేరుగా నిధులు చెల్లిస్తే చట్టపరమైన సమస్యలు వస్తాయిన కేటీఆర్‌కు తెలియంది కాదు. కెటిఆర్ కూడా మళ్లీ తామే అధికారంలోకి వచ్చేది కనుక ఏమీ కాదన్న ధోరణిలో అతి విశ్వాసంతో ,,,అంతా తాను చూసు కుంటానని ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు భరోసా ఇచ్చి వుంటారు. ప్రజాధనం దుర్వినియోగ మవుతుంటే కాపాడలేకపోవడం వాస్తవమే అన్న నిజాన్ని ఈ లొట్టపీసు కేసులో ఏ2గా ఉన్న నాటి పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ గుర్తించి వుంటారు. ఎసిబి విచారణలో ఆయన తప్పకుండా నిజాలు చెప్పేవుంటారు. కేబినెట్ ఆమోదం లేకపోవడం, ఆర్థికశాఖ అనుమతి తీసుకోకపోవడం వంటివి కెటిఆర్ మంత్రిగా తెలుసుకోకుండా చేసిన పనులు. అయితే ఏమీ కాదులే ..అంత మనదే రాజ్యం అన్న ధీమాలో కెటిఆర్ ఉండివుంటారు. అంతేనా అంటే ఇక కాబోయే సిఎంను నేనే అని కూడా భావించి ఉంటారు. అందుకే ఈ బరితెగింపు నిర్ణయం తీసుకుని ఉంటారు. సాధారణంగా ఇలాంటి కేసుల్లో ఎక్కువగా డాక్యుమెంట్లు, ఇతర ఆధారాల అనుగుణంగానే విచారణ జరుగుతుంది. ఇలాంటి విషయలు ఏవైనా అరవింద్ కుమార్ ఎసిబికి అందించివుంటే .. కేటీఆర్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయినట్లేనని భావించాలి. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినతర్వాత ఎలాంటి విధానపరమై న నిర్ణయాలు తీసుకోవడానికి లేదు. అలాంటిది ఓ విదేశీ కంపెనీకు డబ్బు చెల్లింపులు చేయడం మరీ నేరం. ఇకపోతే ఫార్ములా- ఈ కార్ రేసింగ్ స్కాంలో ప్రాథమిక ఆధారాలున్నట్టు హైకోర్టు స్పష్టం చేయడం బీఆర్ఎస్‌ను వణికిస్తోంది. గత వారం రోజులుగా కేటీఆర్ ప్రదర్శిస్తున్న అసహనం ఆయన తప్పును బయటకు వెల్లడిస్తోంది. తనతోపాటు తన అడ్వకేట్లను అనుమతిస్తేనే విచారణకు హాజరవుతానని మొండి కేయడం, విచారణకు రాకుండా వెనక్కి వెళ్లిపోవడం ద్వారా ఆయన తన దురుసుతనాన్ని ప్రదర్శించా రు. ఈ కేసు మొదలయినప్పటి నుంచి గమనిస్తే...చట్టాలకు తాము అతీతులమనే అహంభావం ఆయన ప్రవర్తనలో కనిపిస్తున్నది. అంతేకాదు.. ఈ వ్యవహారంలో ఏసీబీ, ఈడీ కేసులు నమోదుచేసిన నాటి నుంచి కేటీఆర్ మీడియా ముందు దురుసుగా వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ కేసు ను ఓ లొట్టపీసు కేసుగా అభివర్ణించారు. ఆయనో లొట్టపీసు ముఖ్యమంత్రి అంటే ఇంకా పలురకాలుగా నోరుపారే సు కుంటూనే ఉన్నారు. ఎసిబి విచారణ నుంచి బయటకు వస్తున్న సందర్భంలో మీడియాతో మాట్లాడ వద్దన్నందుకు కూడా నోరుపారేసుకున్న తీరును చూశాం. కేసులకు, జైళ్లకు భయపడేది లేదని అంటూ వీరావేశం ఎత్తుతున్నారు.కానీ, ఆయన హైకోర్టు, సుప్రీంకోర్టు చుట్టూ తిరుగుతుండటం చూస్తే.. కేసు లో దమ్ముందని, తనకు చుట్టుకుంటోందని గమనించి ఉంటారు. అందుకే కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు బయలుదేరుతూ, ఎసిబి విచారణ నుంచి వచ్చిన తరవాత కూడ మీడియా ముందు కువచ్చి, ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని విచక్షణా రహితంగా దూషించిన తీరు సభ్యసమాజం సిగ్గు తో తలదించు కునేలా చేసింది. కేసును రాజకీయ ప్రేరేపిత కుట్రగా చూపే ప్రయత్నంలో భాగంగా అసభ్యకర వ్యాఖ్యలను, అసంబద్ధ సవాళ్లను చేస్తున్నారు. నిజానికి నిబంధనలు పాటించకుండా పెద్ద మొత్తంలో నిధులు బదిలీ చేయడంతో హెచ్ఎండీఏ ఆదాయపన్ను శాఖకు రూ.8 కోట్లకు పైగా జరి మానా చెల్లించాల్సి వచ్చింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇక కెటిఆర్ స్థానంలో ఎవరుండి పార్టీని నడపా లన్నది వారి ముందున్న సమస్య. బహుశా కవిత ఈ భారన్ని భుజాన వేసుకునే అవకాశం లేకపోలేదు.

# ఎల్ అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన దీపికా పదుకొనె

- పలువురి నుంచి తీవ్ర విమర్శలు





న్యూఢిల్లీ, ప్రజాభూమి

ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై బాలీవుడ్ స్టార్ నటి దీపిక పదుకొణె సైతం ఘాటుగా స్పందించారు. సుబ్రహ్మణ్యన్ స్టేట్‌మెంట్‌ను సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ఇంత ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు ఇలాంటి ప్రకటనలు చేయడం షాకింగ్‌గా ఉంది' అంటూ వ్యాఖ్యానించారు. ఈ పోస్ట్‌కు అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించింది. తద్వారా మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమని దీపిక అభిప్రాయం వ్యక్తం చేసింది. ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఉద్యోగుల వ్యక్తిగత జీవితాలను చిన్నచూపు చూసేలా ఆయన మాట్లాడుతున్నారని విమర్శిస్తున్నారు.

# ఎమ్మెల్యే ఇంట్లో సోదాలకు వెళ్లిన అధికారులకు షాక్

- నగదు, బంగారంతోపాటు మొసళ్లు గుర్తింపు



భోపాల్,ప్రజాభూమి

మధ్యప్రదేశ్‌కు చెందిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే హరివంశ్ సింగ్‌రాథోడ్ ఇంట్లో ఆదాయపన్ను శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే సోదాలకు వెళ్లిన ఐటీ అధికారులకు షాక్ తగిగిలింది. బంగారం, కోట్ల నగదు, బినామీ కార్లతో పాటు ఆఇంట్లో మూడు మొసళ్లను కూడా గుర్తించారు అధికారులు. మాజీ ఎమ్మెల్యే రాథోడ్‌తో పాటు మాజీ కౌన్సిలర్ రాజేశ్ కేశర్వాని నివాసాల్లో గత ఆది వారం నుంచి ఐటీశాఖ సోదాలు జరుగుతున్నాయి. సుమారు 155 కోట్ల పన్ను ఎగవేసినట్లు తెలు స్తోంది. ఆ మాజీ ఎమ్మెల్యే ఇంటి నుంచి మూడు కోట్ల నగదుతో పాటు బంగారం, వెండి ఆభరణాలను సీజ్‌చేశారు. వాటి విలువ కోట్లల్లో ఉంటుందని భావిస్తున్నారు. రాథోడ్, కేశర్వాని .. ఇద్దరూ బీడీ వ్యాపారం చేసేవారు. అయితే కేశర్వాని సుమారు 140 కోట్ల పన్ను ఎగవేసినట్లు తెలిసింది. దానికి సంబంధించిన డాక్యుమెంట్లను రెయిడ్ సమయంలో గుర్తించారు. అతను నిర్మాణ రంగ వ్యాపారంలో కూడా ఉన్నాడు. అయితే మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంటికి వెళ్లిన ఐటీశాఖ అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఆయన ఇంట్లో మూడు మొసళ్లను గుర్తించారు. ఇంట్లో ఉన్న ఓ చిన్నపాటి కుంటలో వాటిని గుర్తించారు. దీంతో వాళ్లు అటవీ శాఖను అలర్ట్ చేశారు. కేశర్వాని ఇంట్లోనూ పలు బినామీ దిగుమతి కార్లను గుర్తించారు. ఒక్క కారు కూడా కేశర్వాని కుటుంబం పేరిట రిజిస్టర్ కాలేదు. ట్రాన్స్‌పోర్టు శాఖ నుంచి కార్లకు చెందిన సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఆ కార్లను ఎలా కొన్నారన్న కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు. సాగర్ జిల్లాలో మాజీ ఎమ్మెల్యే రాథోడ్ తొలుత వ్యాపారం చేసే వాడు. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. జిల్లా చీఫ్ పోస్టు కోసం కూడా ఆయన పోటీపడ్డారు. ఆయన తండ్రి హర్నమ్ సింగ్ రాథోడ్ ..గతంలో మధ్యప్రదేశ్‌మంత్రిగా చేశారు.

# ఐదేళ్లలో చేయలేని పనులు..

# ఆరు నెల్లలో చేసి చూపాం

- కూటమి ప్రభుత్వం ..ప్రభుత్వ విజయం
- ఈ బలం వల్లనే రెండు లక్షల 8 కోట్లు పెట్టుబడులు వచ్చాయి
- తిరుమల ఘటనతో సంక్రాంతి సంబరాలకు బ్రేక్
- గోకులాలను సంరక్షించుకోవాల్సి ఉంది
- అఊల్త్ ఓ ప్రభుత్వ డెయిరీలను దెబ్బతీసిన జగన్
- పిఠాపురం పర్యటనలో డిప్యూటి సిఎం పవన్ వెల్లడి



కాకినాడ,ప్రజాభూమి

తనకు పని చేయడం తప్ప విజయం గురించి తెలియదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అటువంటి తనకు పిఠాపురం ప్రజలు ఘన విజయం ఇచ్చారని.. తన గాయాలకి పిఠాపురం ప్రజలు మందు వేశారని కొనియాడారు. జన్మంతా పిఠాపురం ప్రజలకి రుణపడి ఉంటానని తెలిపారు. పిఠాపురం పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 'మీ బలం వలన రెండు లక్షల 8 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. నా గెలుపు ఆంధ్ర ఆత్మ గౌరవం. రాష్ట్రంలో మౌళిక సదుపాయాలు అభివృద్ధి కావాలి. తిరుమలలో జరిగిన ఘటన బాధ కలిగించింది. సంక్రాంతి కి పిఠాపురంలో ఊరంతా పందిరి వేద్దాం అనుకున్నాను.. కానీ తిరుమల ఘటనతో తగ్గించి చేస్తున్నాను. కుదిరితే దసరా బాగా చేసుకుందాం.' అని డిప్యూటీ సీఎం తెలిపారు. 'ఓట్లు కోసం బుగ్గలు నిమరడం, తల కాయలు నిమరడం కాదు. మీరు పిఠాపురం గెలిపించిన వ్యక్తి గిరిజనులకి రోడ్లు వేయించడానికి పని చేస్తున్నాడు. మనసు మానవ సహజం..రాజకీయాల్లో ఎవరు పెట్టుకోరు. అన్నమయ్య జిల్లాలో గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు దాడి చేశారు. ఏపీ ప్రభుత్వం జీతాలతో బతికిన కుటుంబం నాది.. ఆ రుణం తీర్చుకోవాలి. మా నాన్న మీద దాడి జరిగితే ఎలా స్పందిస్తారో అలా స్పందించాను. 414 గ్రామాలు ప్రజలు డోలిలతో అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వం వేల కోట్లు దుర్వినియోగం చేసింది. ఓట్లు కోసం కాదు.. నాకు లెక్కలు లేవు.' అని పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ గుర్రం జాషువా కవిత చదివి వినిపించారు. గత ప్రభుత్వాన్నీ నడిపిన పెద్ద మనుషులకు ఈ ఆరు నెలలు పాలన పట్ల తృప్తి లేదట.. గత ప్రభుత్వం డైరీలను చంపేశారని తెలిపారు. ఏడీబీ రోడ్డును గత ప్రభుత్వం ఐదేళ్లు వదిలేసిందని.. గత ప్రభుత్వం స్కామ్ లలో రికార్డు సృష్టించిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం అభివృద్ధిలో రికార్డు సృష్టించిందని వెల్లడించారు. పిఠాపురం మండలం కుమారపురంలో కృష్ణుడి ఆలయం వద్ద నిర్మించిన మినీ గోకులంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన 12,500 మినీ గోకులం షెడ్లను ఇక్కడి నుంచి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కూటమి విజయం అంటే.. ప్రజలు, రాష్ట్రం ఉమ్మడి గెలుపు అని ఈ సందర్భంగా సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. దేశం రుణం తీర్చుకోవాలని ఈ సందర్భంగా యువతకు ఆయన పిలుపు నిచ్చారు. పల్ఎలె రుణం తీర్చుకోవాలన్నది తన కోరిక అని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. అయితే గ్రామాల్లో విధులు నిర్వహించే క్రమంలో మరింత బాధ్యతగా ఉండాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. తాము అండగా ఉంటామని అధికారులకు పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చారు. నెలల్లో ఏం చేశారని అడిగిన వారికి చెబుతున్నానంటూ .. తాము ఈ కాలంలో 12,500 గోకులాలు నిర్మించామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్వీర్యం చేసిందన్నారు. భవిష్యత్తులో మరో 20 వేల గోకులాలు ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. గత ప్రభుత్వం అమూల్‌ను తీసుకొచ్చి.. ప్రభుత్వ డెయిరీలను చంపేసిందని మండిపడ్డారు. గత జగన్ ప్రభుత్వం గోకులాలపై సైతం దృష్టి పెట్టలేదన్నారు. అయితే గోవులు, గోకులాలను సంరక్షించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు నిచ్చారు. మరోవైపు.. ఈ ఆరు నెలల్లో కూమిటి ప్రభుత్వం ఏమి చేసిందంటూ వైసీపీ అగ్రనేతలు పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై విధంగా సమాధానమిచ్చారు.

# మేము మళ్లీ తిరిగి వస్తున్నాం..

- తిరిగి బిజెపిలో చేరని మాజీ సిఎం రఘువరదాస్



రాంచీ, ప్రజాభూమి

మేము తిరిగి వస్తామనే నినాదంతో జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, ఒడిశా గవర్నర్ రఘువర్ దాస్ తిరిగి బీజేపీలో చేరారు. శుక్రవారం రాంచీలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రఘువర్ దాస్ రెండోసారి పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. బీజేపీ సభ్యత్వం తీసుకున్న తర్వాత, రఘువర్ దాస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. 'ఒడిశా గవర్నర్ పదవికి రాజీనామా చేయడం ద్వారా, ఆయన ఇప్పుడు తన పాత పాత్రకు తిరిగి వస్తున్నట్లు చెప్పారు. గవర్నర్‌గా ఉండటం గౌరవానికి సంబంధించిన విషయమన్నారు. 2024 సంవత్సరం నుంచి పాఠాలు నేర్చుకుంటూ 2025 కొత్త సంవత్సరంలో కొత్త శక్తి, కొత్త ఉత్సాహం, కొత్త ఉత్సాహంతో, అందరూ బీజేపీ కార్యకర్తలు ప్రజా ప్రయోజనాల కోసం పోరాడి విజయం సాధించాలని మాజీ ముఖ్యమంత్రి అన్నారు. జనవరి 10 తనకు చారిత్రాత్మకమైన రోజు అని రఘువర్ దాస్ అన్నారు. 1980లో ఈ రోజున, ఆయన బీజేపీలో ప్రాథమిక సభ్యుడయ్యారు. ఇప్పుడు ఆయన రెండో సారి బీజేపీ సభ్యత్వాన్ని తీసుకుంటున్నారు. తాను గవర్నర్‌గా నియమితుడైనప్పుడు, 2023 అక్టోబర్ 26న న్యూఢిల్లీలో జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డాను లిసి తన రాజీనామాను సమర్పించినప్పుడు, అది తన జీవితంలో చాలా భావోద్వేగ క్షణం అని ఆయన అన్నారు.రాజకీయ జీవితంలో గెలుపు, ఓటములు ఉంటాయని రఘువర్ దాస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గెలుపు, ఓటమి జీవితంలో ఒక భాగమని అన్నారు. 1984లో బీజేపీకి ఇద్దరు ఎంపీలు ఉన్నప్పుడు ప్రతిపక్షాలు 'హమ్ దో హమారే దో' అని ఎగతాళి చేశాయని, ఆ రోజును ప్రజలు చూశారని పేర్కొన్నారు. కానీ మీ అందరికీ తెలుసు, ఇప్పుడు బీజేపీ దేశాన్ని అంతిమ స్థాయికి తీసుకెళ్లే దిశగా కొనసాగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయడానికి అధికారం మనకు ఒక సాధనమని ఆయన అన్నారు. ఈ కారణంగా ప్రధానమంత్రి నాయకత్వంలో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వరుసగా మూడవసారి అధికారంలోకి వచ్చింది. నేడు, భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏ ప్రభుత్వాలు దేశంలోని 22 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నాయని రఘువర్ దాస్ తెలిపారు. జార్ఖండ్ ప్రజలు ఇచ్చిన ఆదేశాన్ని తాను గౌరవిస్తున్నానని మాజీ ముఖ్యమంత్రి రఘువర్ దాస్ అన్నారు. జార్ఖండ్ ప్రజలు ఇండియా అలయన్స్ ప్రభుత్వానికి పాలించడానికి మెజారిటీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ఆధారంగా ఇండియా అలయన్స్‌కు ఆధిక్యం లభించిందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆయన అన్నారు. సంకీర్ణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి పార్టీ కొన్ని నెలలు మాత్రమే వేచి చూస్తుందన్నారు. లేకపోతే బీజేపీ వీధుల నుంచి సభ వరకు ప్రజా ప్రయోజన అంశాలపై వాగ్దానాలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బాబులాల్ మరాండి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్ర రాయ్, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్, ఎంపీ మనీష్ జైస్వాల్, రాజ్యసభ ఎంపీ ఆదిత్య సాహు, మాజీ ప్రతిపక్ష నాయకుడు అమర్ బౌరి, ఎమ్మెల్యే సహా అనేక మంది బీజేపీ నేతలు నీరా యాదవ్, అలోక్ చౌరాసియా సహా పలువురు హాజరయ్యారు.

# గోషామహల్‌లో చాక్నావాడికి నాలా కుంగుబాటు

- దిగబడిపోయిన భారీ క్రషర్ వాహనం



హైదరాబాద్, ప్రజాభూమి

హైదరాబాద్ నగరంలోని గోషామహల్ ప్రాంతంలో మరోమారు నాలు కుంగి అందులో భారీ వాహనం పడిపోయింది. ఈ ప్రాంతంలో వరుసగా రోడ్డు కుంగుబాటుకు గురవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఆ ప్రాంతంలో నడిచి వెళ్లాలంటేనే ప్రజలు వణికిపోయే పరిస్థితి.. ఎక్కడ రోడ్డు కుంగుబాటుకు గురవుతుందో.. ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు భయపడిపోతున్నారు. తాజాగా శుక్రవారం కూడా భారీ శబ్దంతో రోడ్డు కుంగిపోయింది. దీంతో ప్రజలు భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. గోషామహల్‌లో చాక్నావాడికి నాలా కుంగుబాటుకు గురైంది. దారుసలామ్ రోడ్డు నుంచి చాక్నావాడికి వెళ్లే రోడ్డులో ప్లైవుడ్ దుకాణాల ముందు నాలా కుంగింది. గతంలో కుంగిన నాలా పనులు కొనసాగుతుండగా ప్రక్కనే ఉన్న మరో నాలా కుంగుబాటుకు గురైంది.ఈ సమయంలో నాలాపై ఉన్న క్రషర్ లారీ అందులో పడిపోయింది. దాదాపు పది అడుగుల లోతులో భారీ ట్రక్కు దిగబడిపోయింది. అయితే ట్రక్కులో ఉన్న లారీ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పటికే చాక్నావాడికి నాలా కుంగుబాటుకు గురవడం ఇది మూడో సారిగా చెప్పుకోవచ్చు. అయితే ప్రతీసారి ఇలా నాలా కుంగుబాటుకు గురవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అతిపురాతనమైన నాలా కావడంతో కుంగినట్లుగా స్థానికులు చెబుతున్నారు. నాలా మొత్తాన్ని పునరుద్ధరించాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఇలా వరుసగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ప్రతీసారి నాలా కుంగడంతో ఆ ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని చెబుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి నాలా పునరుద్ధరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కాగా గత ఏడాది అక్టోబర్‌లో చాక్నివాడికి వెళ్లే మార్గంలో భారీగా రోడ్డు కుంగింది. ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అంతకు ముందు 2022లో కూడా ఇదే ప్రాంతంలో నాలా కుంగింది. భారీ శబ్దంతో నాలా కుంగడంతో భూకంపం వచ్చిందేమో అని స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఆ సమయంలో పదుల సంఖ్యలో వాహనాలు అందులో పడిపోయాయి. అలాగే సంత జరుగుతుండటంతో కూరగాయల బండ్లు కూడా గుంతలో పడిపోయాయి.

# టీటీడీ, ప్రభుత్వ వైఫల్యంతోనే తొక్కిసలాట

- భూమన కరుణాకర్‌రెడ్డి



తిరుపతి,ప్రజాభూమి

తొక్కిసలాట ఘటనకు టీటీడీ, ప్రభుత్వ వైఫల్యమే కారణమని వైసీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ నెలరోజులుగా వైకుంఠ ఏకాదశి పేరుతో సమీక్షలు నిర్వహించారే తప్పా ఆచరణలో తగిన ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. టీటీడీలో పనిచేసే వారు తక్కువయ్యారని పర్యవేక్షించేవారు ఎక్కువ అయ్యారని అన్నారు. దర్శనాలకు సంబంధించిన అంశం పూర్తిగా తిరుమల అడిషనల్ ఈవో వెంకన్నకు సంబంధించిందని ఆయనకు చంద్రబాబు సేవ తప్ప భక్తుల సేవ కనబడటంలేదని విమర్శించారు. ఈ ఘటనలో అడిషన్ ఈవో వెంకన్నచౌదరితో పాటు ఎస్పీ, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని, ఈవోను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తానని చెప్పిన పవనానంద స్వామి దీనిపై మాట్లాడాలంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సమావేశంలో మేయర్ డాక్టర్ శిరీష, చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మోహిత్‌రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

### చదువుతోపాటు సంస్కృతి సంప్రదాయాలపై

# అవగాహన ఉండాలి : పురందేశ్వరి



పశ్చిమగోదావరి,ప్రజాభూమి

చదువుతోపాటు విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. నర్సాపురం వైఎన్ కళాశాల డైమండ్ జూబ్లీ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పురందరేశ్వరి హాజరయ్యారు. కళాశాల ప్రాంగణంలో సరస్వతి దేవి విగ్రహం ఆవిష్కరణ గావించారు. భోగి మంటలు వెలిగించి విద్యార్థులతో సంక్రాంతి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పురందరేశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థులకు సమగ్రమంతమైన, వికాసవంతమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. సమాజ పరిస్థితులను తెలుసుకునే విధంగా విద్యాబోధన ఉండాలని చెప్పారు. చదువు అంటే పాఠ్యపుస్తకాలు, తరగతి గదులు , ర్యాంక్స్ మెడల్స్‌కే పరిమితం కాకూడదని తెలిపారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతలను దూరం చేసే శక్తి చదువుకే ఉందని దగ్గుబాటి పురందరేశ్వరి పేర్కొన్నారు.

# చలికి వణుకుతున్న ఉత్తరాది రాష్ట్రాలు

- ఉదయం వేళల్లో ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించలేని స్థితి
- వరుసగా చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు



న్యూఢిల్లీ,ప్రజాభూమి

చలి తీవ్రతకు ఉత్తరభారతం వణుకుతోంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు యూపీ, పంజాబ్, జార?ండ్, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. ఆయా ప్రాంతాలను దట్టమైన పొగ కమ్మేసింది. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో పొగమంచు కారణంగా ఢిల్లీ లఖ్‌నవూ జాతీయ రహదారిపై అరడజనుకుపైగా వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. శుక్రవారం ఉదయం ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఫలితంగా దృశ్యమానత దారుణంగా పడిపోయింది. కొన్ని ఏరియాల్లో విజిబిలిటీ జీరోగా నమోదైంది. ఈ కారణంగా ముందు వెళు _న్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఫలితంగా ఇవాళ ఉదయం ఢిల్లీ లఖ్‌నవూ జాతీయ రహదారిపై ఆరుకుపైగా కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఆ కార్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు సమాచారం. ఆ రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రంగంలోకి దిగిన అధికారులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# తిరుపతి ఘటనలో కుట్ర కోణం

- మంత్రి సవిత సంచలన ఆరోపణలు



అమరావతి,ప్రజాభూమి

తిరుపతి ఘటన బాధాకరమని మంత్రి సవిత అన్నారు. తొక్కిసలాట ఘటనపై ఆమె మాట్లాడుతూ.. 'తిరుపతి ఘటనలో కుట్రపూరితంగా చేశారని అంటున్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలని కావాలని చేశారని అంటున్నారు. క్లారిటీ వచ్చాక ఈ విషయాలపై మాట్లాడతాం. సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. మృతులకు 25 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మాజీ సీఎం జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు. సీఎంగా ఉండగా జగన్ ఏమి చేశారో మాకు తెలుసు. బాబాయ్ గొడ్డలి పోటు, కోడికత్తి, గులకరాయి డ్రామాలు తెలుసు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 30 మంది చనిపోయారు. రాజకీయ ఉనికి కోసమే జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు. జగన్ పాలనపై విరక్తి చెంది జనం 11 సీట్లకు పరిమితం చేశారు. జగన్ ఏనాడైనా జనంలోకి వచ్చారా? దోచుకున్నది దాచుకోవడానికి పరిమితమయ్యారు..' అని మంత్రి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# హోటల్ గదిలో ప్రేమజంట బలవన్మరణం

- పెళ్లికి అంగీకరించలేదని.. ఉరేసుకుని మృతి



సంగారెడ్డి,ప్రజాభూమి

సింగూరు ప్రాజెక్టు సమీపంలో ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మునిపల్లి మండలం బుసారెడ్డిపల్లి వద్ద హరిత రెస్టారంట్‌లో గురువారం మధ్యాహ్నం ప్రేమ జంట గదిని అద్దెకు తీసుకుంది. శుక్రవారం గది ఖాళీ చేయాల్సి ఉండగా వారు బయటకు రాకపోవడంతో సిబ్బంది కిటికీలు బద్దలుకొట్టి చూడగా.. ఫ్యాన్‌కు ఉరేసుకొని ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వారి తల్లిదండ్రులకు సమాచారమందించారు. మృతులను నారాయణఖేడ్ మండలం నారాయణపేట గ్రామానికి చెందిన ఉదయ్ (20), అదే గ్రామానికి చెందిన యువతిగా గుర్తించారు. ఇరువురి కులాలు వేరు కావడంతో పెళ్లికి పెద్దలు అంగీకరించలేదని, ఆ మనస్తాపంతోనే ఇద్దరూ ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

# పిల్లల పరేడ్‌తో సీఎం సోదరుడికి స్వాగతం

- వైరల్‌గా మారిన వీడియో... నెటిజన్ల ఆగ్రహం



వికారాబాద్,ప్రజాభూమి

ఆయన ఎంపీ కాదు, ఎమ్మెల్యే కాదు.. అంతకంటే జడ్పీటీసీ, ఎంపీటీసీ కాదు.. చివరకు సర్పంచ్ కాదు, కార్పొరేటర్ కాదు, కనీసం వార్డ్ మెంబర్ కాదు.. కానీ ఆయనకు పోలీస్ కాన్వాయ్, స్కూల్ పిల్లలతో పరేడ్, చివరికి వికారాబాద్ కలెక్టర్ బాడీగార్డ్ అయ్యాడు. అందరికీ ఆయన సీఎం అన్న.. అయితే ఆ జిల్లాలో మాత్రం ఆయనే సీఎం అనడానికి ఈ వీడియోనే సాక్ష్యం. మరి ఆయన ఎవరో తెలుసా.. సాక్షాత్తు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో ఓ అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపన చేసేందుకు తిరుపతి రెడ్డి భారీ కాన్వాయ్‌తో వచ్చాడు. ఊరి బయటనే ఆయన కాన్వాయ్ ఆగిపోయింది. ఎండలో బడి పిల్లలు ఆయనకు పరేడ్‌తో స్వాగతం పలికారు. ఇక ఏ హోదా లేని తిరుపతి రెడ్డి పక్కనే వికారాబాద్ కలెక్టర్ ఓ సామాన్యుడిలా ఉండిపోయారు. ఇక స్థానిక నాయకులు వంగి వంగి దండాలు పెట్టడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. వీటన్నింటినీ ఎంజాయ్ చేస్తూ తిరుపతి రెడ్డి ఓ ముఖ్యమంత్రి అన్నలా కాకుండా.. తానే ముఖ్యమంత్రిలా ఫీలైపోయారు. తెలంగాణ సీఎం పేరు అందరూ మర్చిపోయేది ఇందుకే అన్న విషయం సీఎం తెలుసుకోవాలి అని సోషల్ మీడియాలో సైటెర్లు వేస్తున్నారు. కుటుంబ పాలన అన్నోడు.. ఈ వీడియో చూడాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకొన్ని రోజులైతే తెలంగాణ సీఎం ఎవరనే ప్రశ్నకు పిల్లలు అనుముల తిరుపతి రెడ్డి తమ్ముడు అనే సమాధానం రాసిన ఉపాధ్యాయులు మార్కులు వేయాల్సిందే అని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు.

# గత పాలనలో అన్ని రంగాల్లో పతనావస్థ

- రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారు
- బ్రాండ్ ఏపికి మళ్లీ మహర్దశ పట్టిస్తున్నాం
- నిర్మాణరంగానికి ప్రత్యేక ప్రోత్సాహం
- నరెడ్కో ప్రాపర్టీ షోలో సిఎం చంద్రబాబు నాయుడు



గుంటూరు,ప్రజాభూమి

గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చే శారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తా మన్నా రు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారింది. ప్రజలు మమ్మల్ని నమ్మి 93శాతం స్ట్రయిక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోంది. నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ రంగంపై 34లక్షల మంది ఆధారపడి ఉన్నారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి. రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటాం. వైకాపా పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతింది. అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి. వైకాపా ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి ముఖ్య కారణం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని కొంతమంది నష్టపోయారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నాం. మేం వచ్చాక రూ.4లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం. ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే మా లక్ష్యం' అని చంద్రబాబు అన్నారు. ఉచిత ఇసుకతో నిర్మాణ రంగానికి ఊతమిచ్చామన్నారు. నిర్మాణ రంగం నిరంతరం జరిగే ప్రక్రియ అని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. వైసీపీ పాలనలో నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. నిర్మాణ రంగానికి తాము ఊతమిచ్చామని ఆయన వివరించారు. శుక్రవారం గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో అన్ని రంగాలు పతనావస్థకు చేరాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారంటూ గత ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకురావాల్సి ఉందన్నారు. కొత్త ఏడాదిలో నిర్మాణ రంగం అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా ఉందని గుర్తు చేశారు. ప్రజలు తమను నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో భారీ విజయం కట్టబెట్టారన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణాన్ని ప్రారంభించామని ఆయన స్పష్టం చేశారు. అందులోభాగంగా రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ.. తాజాగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చెప్పారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు.భూ కబ్జాకారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా భూ సమస్యల దరఖాస్తులు తమకు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే భూ సమస్యలకు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని నష్టపోయారన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంటు సాధన కోసం కృషి చేస్తున్నామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత.. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్నారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.




# చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి క్వాష్ పిటిషన్ కొట్టివేత



అమరావతి, ప్రజాభూమి

వైసిపి నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి క్వాష్‌పిటిషన్‌ను ఏపీ ఉన్న త న్యాయస్థానం కొట్టివేసింది. గతంలో బాలికపై అత్యా చారం జరిగిందని అసత్య ప్రచారం చేశారంటూ ఆయన పై ఫిర్యాదులు రావడంతో తిరుపతి పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయా లని ఆయ న హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్ర వారం విచారణ జరిపిన హైకోర్టు చెవిరెడ్డి పిటిషన్‌ను కొట్టివేసింది. తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండ లానికి చెందిన బాలిక (14)పై అత్యాచారం జరిగిందని వ్యాఖ్యానించడం తో పాటు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేశారన్న ఆరోపణలతో చెవిరెడ్డిపై కేసు నమో దైంది. వాస్తవాలు నిర్ధారించుకోకుండా అసత్య ప్రచారం చేయడాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణించారు. దీంతో బాలిక తండ్రి ఫిర్యాదు ఆధారంగా పోక్సో కేసు పెట్టా రు. యర్రావారిపాలెం మండలానికి చెందిన బాలిక.. పాఠశాల నుంచి ఇంటికి వస్తుండగా ముసుగు వేసు కున్న దుండగులు తనపై దాడిచేసి మత్తు మందు తాగించారని తల్లిదండ్రులను నమ్మించింది. ఘటన పూర్వాపరాలు తెలుసు కోకుండా, వాస్తవాలు నిర్ధారిం చుకోకుండానే బాలిక చదివే పాఠశాలకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి.. ఆమెపై అత్యాచారం జరిగిందని, ఆమెకు అండగా ఉంటామని వ్యాఖ్యానించి నట్లు పోలీసులు గుర్తించారు.

బాలికకు వైద్యపరీక్షలు చేసి అత్యాచారం జరగలేదని పోలీసులు తెలిపినా, సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేసినట్లు తేల్చా రు. ఈ కేసులో బాధితురాలు బాలిక కావడం వల్ల.. ఆమెతోపాటు కుటుంబసభ్యుల గుర్తింపు ప్రచారం చేయడం పోక్సో చట్టం ప్రకారం ఉల్లంఘన అవుతుంది.

# జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి




జనగామ, ప్రజాభూమి

జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కొడకండ్ల మండలం గిర్ని తండా వద్ద హైవేపై డీసీఎం-తుఫాన్ వాహనం ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఆరుగిరికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, మృతులు సూర్యాపేట జిల్లా ఈటూరు వాసులుగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి,ప్రజాభూమి:



తనపై మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత చేసిన ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సవాల్ చేశారు. నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా.? అని ప్రతి సవాల్ విసిరారు. యాదాద్రి జిల్లాలో బీర్ల అయిలయ్య పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ... గొంగిడి సునీత మతి స్థిమితం కోల్పోయి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. బీర్ల అయిలయ్య బదులు నీళ్ల అయిలయ్య అని ఆలేరు ప్రజలు తన పేరు మార్చారని అన్నారు. కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో తనకు సంబంధం లేదని అన్నారు. తన బినామీలు ఎవరో నిరూపించాలని సవాల్ విసిరారు. 150 డాక్యుమెంట్లలో తన అనుచరుల పేర్లలో ఒక్కటి ఉన్నా రాజీనామా చేస్తానని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ తప్పు చేసిండు కాబట్టే ప్రశ్నించానని అన్నారు. బీసీ ఎమ్మెల్యేను కాబట్టే ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. దమ్ముంటే పది రోజుల్లో నిరూపించాలి....బహిరంగ చర్చకు రావాలని అన్నారు. ఎర్రగడ్డకు వెళ్లి చూపించుకో.. రెఫర్ చేస్తానని బీర్ల అయిలయ్య విమర్శించారు.

# ఉద్యోగ పరీక్షలకు నోటిఫికేషన్లు





అమరావతి,ప్రజాభూమి

ఉద్యోగ నోటిఫికేషన్ల పరీక్ష తేదీలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) శుక్రవారం విడుదల చేసింది. 8 నోటిఫికేషన్లకు సంబంధించి ఏప్రిల్ 27 నుండి 30 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. పూర్తి వివరాల కోసం సంబంధిత వెబ్‌సైట్‌కి లాగిన్ కావాలని వెల్లడించింది.

# జడేజా ఔట్.. షమీ రీఎంట్రీ!

## ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు ప్రకటన



తీవ్ర బాధను మిగిల్చిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ పరాభవం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న టీమిండియా మరో సవాల్‌కు సిద్ధమైంది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌తో పాటు మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ముందుగా ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్ జనవరి 22 నుంచి ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 6 నుంచి మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ ముగిసిన వెంటనే టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 బరిలోకి దిగనుంది. ఈ మెగా టోర్నీకి ముందు ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌ను టీమిండియా సన్నాహకంగా వాడుకోనుంది.ఈ మూడు వన్డేల సిరీస్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీకీ మరో రెండు రోజుల్లో సెలెక్టర్లు జట్టును ప్రకటించే అవకాశముంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడిన జట్టునే దాదాపుగా ఛాంపియన్స్ ట్రోఫీకి కొనసాగించే అవకాశం ఉంది. అయితే ఈ టోర్నీలో ఎవరిని ఆడించాలి? ఎవరిని పక్కనపెట్టాలనేది సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శల పాలవుతున్న సారథి రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కొనసాగించాలా..కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలా? వన్డే వరల్డ్ కప్ తర్వాత జట్టుకు దూరమైన షమీ పూర్తి ఫిట్‌నెస్ అందుకున్నాడా? కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లో వికెట్ కీపర్‌గా ఎవరికి అవకాశం దక్కనుంది? సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా తుది జట్టులో ఉంటాడా? అనేవి మిలియన్ డాలర్ల ప్రశ్నలుగా మారాయి. టీ20 ప్రపంచకప్ 2024 విజయం తర్వాత పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఆఖరి ఛాన్స్‌గా ఛాంపియన్స్ ట్రోఫీలో కొనసాగించే అవకాశం ఉంది. వన్డే ఫార్మాట్‌లో వారికి ఉన్న రికార్డులు, అనుభవం దృష్ట్యా ఇద్దరిపై ఎలాంటి చర్యలు ఉండవని, ఛాంపియన్స్ ట్రోఫీలో కొనసాగుతారని ఇప్పటికే బోర్డు వర్గాలు తెలిపాయి. రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగనుండగా.. అతనికి జతగా జైస్వాల్ ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశం ఉంది. ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్న స్టార్ పేసర్ షమీ.. ఈ వన్డే సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్న షమీ ఫిట్‌నెస్‌ను దగ్గర్నుంచి సమీక్షిస్తున్న బీసీసీఐ మెడికల్ టీమ్.. షమీకి క్లీన్‌చిట్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే షమీ భారత జట్టులోకి రానున్నాడు. వికెట్ కీపర్‌గా రిషభ్ పంత్‌ను కొనసాగిస్తారా? కేఎల్ రాహుల్‌ను తీసుకుంటారా? అనేది మిలియన్ డాలర్ల పశ్నగా మారింది. రాహుల్ ఆట గొప్పగా లేకున్నా.. మరి చెత్త ప్రదర్శనైతే చేయలేదు. పంత్ కూడా వన్డేల్లో గొప్పగా రాణించింది లేదు. బీజీటీ ప్రదర్శన నేపథ్యంలో రిషభ్ పంత్‌కే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఇక సీనియర్ స్పిన్ ఆల్‌రౌండర్ జడేజా బ్యాటింగ్ వన్డేల్లో అంత గొప్పగా ఏం లేదు. అతని స్థానంలో అక్షర్ పటేల్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. కుల్దీప్ యాదవ్ ఫిట్‌గా లేకుంటే వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం దక్కుతుంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి పేరును కూడా పరిశీలించవచ్చు. ఆసీస్ పర్యటనలో అదరగొట్టిన తెలుగు తేజం నితీశ్‌కుమార్‌రెడ్డికి కూడా వన్డే సిరీస్‌లో చోటు దక్కే ఛాన్స్ ఉంది. సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ల కోటాలో హార్దిక్ పాండ్యాకు బ్యాకప్‌గా అతని తీసుకోవచ్చు. జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ సిరీస్ నుంచి రెస్ట్ ఇవ్వనున్నారు. సిరాజ్, ప్రసిధ్ కృష్ణలను కొనసాగించే అవకాశం ఉంది.ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడే భారత జట్టు(అంచనా)రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్/కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్/వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్/కుల్దీప్ యాదవ్, మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్.

### బీబీఎల్ సామ్ కొన్‌స్టాస్

# పేలవ ప్రదర్శన




బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో.. క్రీజులో నృత్యం చేస్తున్నట్లు కదులుతూ భారీ షాట్లు బాదిన ఆ ప్లేయర్, తన జోరును కొనసాగించలేకపోయాడు. వికెట్ల వెనకాలకు ర్యాంప్ షాట్లు ఆడిన అతడు.. తాజాగా జరిగిన మ్యాచ్ లో తుస్సుమనిపించాడు. బీజీటీ సిరిస్ లో కోహ్లీ, బుమ్రా లాంటి స్టార్ ప్లేయర్లతోనే దూకుడుగా వ్యవహరించిన ఆ క్రికెటర్ తాజా మ్యాచ్ లో పేలవ ప్రదర్శన నిరాశపరిచాడు. ఆ యంగ్ ప్లేయర్ మరెవరో కాదు సామ్ కొన్‌స్టాస్. ఇటీవలే ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సిరీస్ లో తన ప్రదర్శనతో పాటు కోహ్లీ, బుమ్రాతో గొడవపడి.. తన పేరు మార్మోగేలా చేశాడు. అంతర్జాతీయ అరంగేట్రంలోనే ఈ 19 ఏళ్ల కుర్రాడు తన ప్రదర్శనతో క్రికెట్ అభిమానులను ఆకట్టుకున్నాడు. మెల్ బోర్న్ క్రికెట్ గ్రౌండ్ లో ఫెంటాస్టిక్ హాఫ్ సెంచరీ బాది వెలుగులోకి వచ్చాడు. ఇటీవలి కాలంలో ఏ బ్యాటర్‌కు సాధ్యం కాని రీతిలో ఏకంగా బుమ్రాపై ఆధిపత్యం ప్రదర్శించాడు. అయితే ఇప్పుడు తాజాగా జరిగిన మ్యాచ్ లో ఆ దూకుడును కొనసాగించలేకపోయాడు సామ్ కొన్‌స్టాస్. ప్రస్తుతం జరుగుతోన్న బీబీఎల్ 2025లో సిడ్నీ థండర్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. తాజాగా హెూబర్ట్ హరికేన్స్ తో జరిగిన మ్యాచ్ లో డేవిడ్ వార్నర్ తో కలిసి బరిలోకి దిగిన అతడు క్రీజులో ఎక్కువ సేపు నిలబడలేకపోయాడు. ఎనిమిది బంతులు ఎదుర్కొన్న సామ్ కేవలం నాలుగు పరుగులే చేసి పెవిలియన్ చేరాడు. రిలే మెరిడిత్ షార్ట్ డెలివరీ వేయగా, దాని షాట్ బాదేందుకు ప్రయత్నించాడు సామ్. కానీ బంతి నేరుగా వికెట్ కీపర్ మ్యాథ్యూ వేడ్ చేతిలోకి వెళ్లిపోయింది. దీంతో సామ్ వికెట్ ను సమర్పించుకోవాల్సి వచ్చింది. ఇక సామ్ తో పాటు ఓపెనింగ్ చేసిన వార్నర్ కూడా వెంటనే ఔట్ అయిపోయాడు. ప్రస్తుతం సామ్ కొన్‌స్టాస్ ఔట్ అయిన వీడియో నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. కాగా, బీబీఎల్ 2025 పాయింట్ల పట్టికలో సిడ్నీ థండర్ జట్టు ప్రస్తుతానికి అగ్రస్థానంలో ఉండగా, హెూబర్ట్ హరికేన్స్ జట్టు మూడో స్థానంలో కొనసాగుతోంది.

# వన్డే క్రికెట్‌లో భారత మహిళల జట్టు జోరు

## టీమిండియా 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై విజయం
## మూడు వన్డేల సిరీస్ 1-0తో ఆధిక్యం

వన్డే క్రికెట్‌లో భారత మహిళల జట్టు జోరు కొనసాగుతోంది. సొంతగడ్డపై ఐర్లాండ్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో స్మృతి మంధాన సారథ్యంలోని భారత జట్టు శుభారంభం చేసింది. శుక్రవారం రాజ్‌కోట్ వేదికగా జరిగిన తొలి వన్డేలో టీమిండియా 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై విజయం సాధించింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. టీమిండియా ఓపెనర్ ప్రతీకా రావల్(96 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 83), తేజల్ హసబ్నిస్(46 బంతుల్లో 9 ఫోర్లతో 53 నాటౌట్) హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగులు చేసింది. ఆ జట్టు కెప్టెన్ గబీ లూయిస్(129 బంతుల్లో 15 ఫోర్లతో 92) తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకుంది. లీహ్ పాల్(73 బంతుల్లో 7 ఫోర్లతో 59) హాఫ్ సెంచరీతో రాణించాడు. భారత బౌలర్లలో ప్రియా మిశ్రా(2/56) రెండు వికెట్లు తీయగా.. టిటస్ సధు, సయలి,






దీప్తి శర్మ తలో వికెట్ తీసారు. అనంతరం భారత మహిళల జట్టు 34.3 ఓవర్లలోనే 4 వికెట్లకు 241 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. కెప్టెన్ స్మృతి మంధాన(29 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 41) శుభారంభం అందించింది. ఐర్లాండ్ బౌలర్లలో అర్లెనే కెల్లీ ఓ వికెట్ తీయగా.. మాగ్యూరీ మూడు వికెట్లు పడగొట్టింది. ఇరు జట్ల మధ్య రెండో వన్డే ఆదివారం జరగనుంది.

టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం సొంతగడ్డపై న్యూజిలాండ్, వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లను గెలుచుకుని జోరు మీదున్న భారత మహిళల జట్టు.. హ్యాట్రిక్ సిరీస్ విజయంపై కన్నేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి భారత్‌లో జరగాల్సి ఉన్న మహిళల వన్డే వరల్డ్‌కప్ ముందు ఈ సిరీస్‌లను టీమిండియా సన్నాహకంగా వాడుకోనుంది. ఈ సిరీస్ నుంచి రెగ్యులర్ సారథి హర్మన్‌ప్రీత్ కౌర్‌కు సెలక్టర్లు విశ్రాంతినిచ్చారు. దాంతో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన జట్టును నడిపిస్తోంది.



విజయ్ హజారే ట్రోఫీలో భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి 5 వికెట్లు తీసి సంచలనం సృష్టించాడు. వడోదరలోని కోటంబి స్టేడియంలో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి రాజస్థాన్ బ్యాట్స్‌మెన్ వెన్ను విరిచాడు. తమిళనాడు తరపున వరుణ్ చక్రవర్తి 9 ఓవర్లలో 52 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. వరుణ్ చక్రవర్తి అద్భుత ప్రదర్శనతో తమిళనాడు జట్టు రాజస్థాన్‌ను 267 పరుగులకు ఆలౌట్ చేసింది. తమిళనాడు కెప్టెన్ ఆర్ సాయి కిషోర్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించుకోవడం సరైనదని నిరూపించాడు. అద్భుతమైన ప్రదర్శన కారణంగా, వరుణ్ చక్రవర్తి ఇంగ్లండ్‌తో జరిగే టీ20, వన్డే సిరీస్‌లకు ఎంపిక కోసం లిస్టులోకి వచ్చాడు. ఇంగ్లండ్‌కు చెందిన ప్రమాదకరమైన జట్టు భారత పర్యటనకు వస్తోంది. జనవరి 22 నుంచి భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 2 వరకు ఇరు దేశాల మధ్య ఈ టీ20 సిరీస్ జరగనుంది. టీ20 సిరీస్ తర్వాత రెండు దేశాల మధ్య మూడు వన్డేల సిరీస్ కూడా జరగనుంది. ఇంగ్లండ్‌తో జరిగే ఈ వైట్ బాల్ సిరీస్‌లో వరుణ్ చక్రవర్తి తన మిస్టరీ స్పిన్ బౌలింగ్‌తో విధ్వంసం సృష్టించే ఛాన్స్ ఉంది. తమిళనాడుకు చెందిన స్పిన్ బౌలర్ వరుణ్ చక్రవర్తి 7 విధాలుగా బంతిని విసరగలడు. వీటిలో ఆఫ్‌బ్రేక్, లెగ్‌బ్రేక్, గూగ్లీ, క్యారమ్ బాల్, ఫ్లిప్పర్, టాప్‌స్పిన్, యార్కర్ ఆన్ టోస్ ఉన్నాయి. ఇప్పటి వరకు టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌ల్లో వరుణ్ చక్రవర్తి 13 మ్యాచ్‌ల్లో 19 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో, అతను 70 ఐపీఎల్ మ్యాచ్‌లలో 83 వికెట్లను తన పేరిట కలిగి ఉన్నాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ కోసం లెగ్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని కూడా భారత జట్టులో చేర్చవచ్చు అని అంటున్నారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరుగుతుంది.

### 9 ఓవర్లలో 52 పరుగులిచ్చి 5 వికెట్లు..

# రాజస్థాన్ బ్యాట్స్‌మెన్ వెన్ను విరిచిన వరుణ్ చక్రవర్తి

# టెన్నిస్ స్టార్ నోవాక్ జోకోవిచ్ సంచలన ఆరోపణ

## నాపై విషప్రయోగం జరిగిందంటూ ఆరోపణలు



టెన్నిస్ స్టార్ నోవాక్ జోకోవిచ్ సంచలన ఆరోపణ చేశాడు. తనపై విషప్రయోగం జరిగినట్లు తెలిపాడు. 2022లో మెల్?బోర్న్?లోని ఓ హెూటల్?లో తనకు విషపూరిత ఆహారం ఇచ్చినట్లు పేర్కొన్నాడు. సీసం, పాదరసం కలిసి ఉన్న ఆహారాన్ని ఇచ్చి తనను ఇబ్బందిపెట్టినట్లు వెల్లడించాడు. కాగా, కొవిడ్ వ్యాక్సిన్ వేసుకోని కారణంగా 2002లో ఆస్ట్రేలియా నుంచి జకోవిచ్?ను డిపోర్ట్ చేశారు. అలాగే అతడి వీసాను రద్దు చేసి అతన్ని ఆస్ట్రేలియన్ ఓపెన్?లో ఆడకుండా వెనక్కి పంపించేశారు. అయితే ఆ ఏడాది జరిగిన ఘటన గురించి తాజాగా ఓ మ్యాగజైన్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించాడు. "ఆస్ట్రేలియాలో క్వారంటైన్ సమయంలో నాకు విషపూరిత ఆహారం ఇచ్చారు. దీంతో శరీరంలో మెర్క్యురీ, లెడ్? స్థాయిలు ఎక్కువగా ఉన్నాయని తెలుసుకున్నాను. ఈ క్రమంలో అనారోగ్య సమస్యలు తలెత్తాయి. సెర్బియాకు తిరిగి వెళ్లిన తర్వాత కొన్ని విషయాలు గుర్తించాన్న. కానీ ఆ విషయాన్ని పబ్లిక్?గా చెప్పలేద్న. ఎందుకంటే నా శరీరంలో అధిక స్థాయిలో మినిరల్స్? ఉన్నట్లు గుర్తించాను. కొన్ని రోజులు ఫ్లూతో బాధపడ్డాను. ఇంట్లోనే ఎమర్జెన్సీ మెడికల్ టీమ్ నాకు ట్రీట్మెంట్ ఇచ్చింది." అని జకోవిచ్ తెలిపాడు. 2022లో తనను ఆస్ట్రేలియా నుంచి బహిష్కరించడం రాజకీయ ప్రేరేపిత చర్య అని జకోవిచ్ మండిపడ్డారు. కొవిడ్ టీకా విషయంలో తనపై చర్యలు తీలుకోలేదని ఆరోపించారు. ప్రజలు తనను వ్యాక్సిన్ వ్యతిరేక భావాలకు హీరోగా చూస్తున్నారని అన్నారు. ఆరోగ్య సమస్యల కంటే రాజకీయాలే తనను ఆస్ట్రేలియా ఓపెన్ నుంచి బహిష్కరించేలా చేశాయని ఆవేదన వ్యక్తం చేశాడు. " రాజకీయమే నన్ను ఆస్ట్రేలియా నుంచి బహిష్కరించడానికి అసలు కారణం. అక్కడి నాయకులు నేను ఉండటాన్ని సహించలేకపోయారు. ఆ సమయంలో నన్ను ప్రపంచానికి నంబర్ వన్ విలన్?గా చూపించారు. నేటికీ 99 శాతం మందికి నన్ను ఆస్ట్రేలియా నుంచి ఎందుకు బహిష్కరించారో తెలియదు. కొవిడ్ టీకా తీసుకోనందున నన్ను ఆస్ట్రేలియా నుంచి బహిష్కరించారని ప్రజలు భావిస్తున్నారు. బలవంతంగా ఆస్ట్రేలియాలోకి చొరబడటానికి ప్రయత్నించాననేది పూర్తిగా అవాస్తవం." అని జకోవిచ్ తెలిపాడు.

# బాలకృష్ణతో నటించడం అదృష్టం : ప్రగ్య జైస్వాల్‌ల



ఇందులో నా పేరు కావేరి. అభినయానికి ఆస్కారమున్న డీ గ్లామరస్ రోల్. ఇప్పటివరకూ నేను చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్ర. ఛాలెంజ్‌గా తీసుకొని చేశాను. దర్శకుడు బాబీ ఈ పాత్రను అద్భుతంగా డిజైన్ చేశారు.' అని కథానాయిక ప్రగ్య జైస్వాల్ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ కొల్లి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన చిత్రం 'డాకు మహారాజ్'. ఈ సినిమాలో వన్ ఆఫ్‌ది హీరోయిన్‌గా నటించింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా ఈ నెల 12న చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ప్రగ్యా విలేకరులతో ముచ్చటించింది. 'బాలకృష్ణగారితో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా. 'అఖండ'తో నా కెరీర్ మలుపు తిరిగింది. ఇప్పుడు 'డాకు మహారాజ్' లాంటి గొప్ప సినిమాలో మళ్లీ ఆయనతో కలిసి నటించే భాగ్యం దొరికింది' అంటూ ఆనందం వెలిబుచ్చింది ప్రగ్య జైస్వాల్. దర్శకుడు బాబీ ఈ కథ చెప్పినప్పుడే పెద్ద హిట్ అవుతుందని నమ్మానని, నిర్మాత నాగవంశీ పాషన్‌తో సినిమా నిర్మించారని ప్రగ్య పేర్కొన్నారు. జనవరి 12 తన పుట్టినరోజు అని, అదేరోజు 'డాకు మహారాజ్' విడుదల అవుతుండటం సంతోషంగా ఉందని ప్రగ్యా జైస్వాల్ పేర్కొంది.

# బీచ్‌లో ఛిల్ అయిన అలియాభట్




గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారే భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ హీరోయిన్ అలియా భట్. గతేడాది జిగ్రా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉంది. కాగా ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండే ఈ బ్యూటీ షూటింగ్ పనుల నుంచి బ్రేక్ తీసుకుంది. ప్రస్తుతం వెకేషన్ టూర్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ భామ ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా..? ప్రపంచ ప్రఖ్యాత టూరిజం స్పాట్స్‌లో ఒకటైన థాయ్‌లాండ్.

బికినీలో థాయ్‌లాండ్ దీవుల్లోని సముద్రంలో జలకాలాడింది. సాగరతీరంలో విహరిస్తూ ప్రకృతిని అందాలను ఆస్వాదించింది. బ్లాక్ గాగుల్స్ పెట్టుకొని స్టైలిష్‌గా బోటు రైడ్ చేసింది. ఉదయాన్నే జిమ్ సెషన్‌కు వెళ్లింది. ఆ తర్వాత తనకిష్టమైన పుస్తకం చదివింది. అలియాభట్ థాయ్‌లాండ్ వెకేషన్‌లో సూపర్ ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న ఫొటో లు ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. అలియాభట్ ప్రస్తుతం అల్ఫా, లవ్ అండ్ వార్ సినిమాల్లో నటిస్తుండగా.. చిత్రీకరణ దశలో ఉన్నాయి.


## గేమ్ ఛేంజర్ బెనిఫిట్ షోలపై

# హైకోర్టు అసంతృప్తి

గేమ్ ఛేంజర్ టికెట్ రేట్లతో పాటు బెనిఫిట్ షోలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు నేడు విచారణ జరిగింది. పుష్ప 2 ది రూల్ సినిమాకు సంబంధించి సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మరవకముందే మరో సినిమాకు బెనిఫిట్ షోలు అనుమతినివ్వడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దని చెప్పి మళ్లీ ప్రభుత్వమే అనుమతి ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించింది. ప్రేక్షకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బెనిఫిట్ షోలకు అనుమతించొద్దని తెలిపింది. అంతేగాకుండా నిర్మాతలు భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి అన్యాయంగా వసులు చేయడం సరికాదని తెలిపింది. అలాగే అర్ధరాత్రి 1 గంటల తర్వాత సినిమా షోలకి పర్మిషన్ ఇవ్వడంపై పునఃసమీక్షించాలని కోరింది. ఈ మేరకు హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తను ఆదేశించింది. ఈ కేసుపై తదుపరి విచారణను జనవరి 24కి వాయిదా వేసింది.





# మరోసారి ప్రేక్షకుల ముందుకు ఆదిత్య ఓం



లాహిరి లాహిరి లాహిరి సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు ఆదిత్య ఓం. ఆ తర్వాత తెలుగులో పలు చిత్రాల్లో నటించిన ఈ యాక్టర్ 2023లో నాతో నేను సినిమాలో కీలక పాత్రలో నటించాడు. 2024లో పాపులర్ టీవీ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 8లో కూడా సందడి చేశాడు. డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ కూడా అయిన ఈ నటుడు ప్రస్తుతం బందీ సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీలో ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలకు మద్దతుగా నిలిచే పాత్రలో ఆదిత్య ఓం కనిపించనున్నాడు. కార్పోరేట్ కంపెనీలకు న్యాయ సలహాదారుగా వ్యవహరించే పాత్రను పోషిస్తుండగా.. అతడిని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది..? అతడు ప్రకృతిని ఎలా కాపాడుతాడనే కాన్సెప్ట్‌తో సినిమా ఆసక్తికరంగా ఉండబోతుందని మేకర్స్ వెల్లడించారు. ఆదిత్య ఓం ఈ సినిమాలో ఎలాంటి డూప్స్ లేకుండా సొంతంగా యాక్షన్ సీక్వెన్స్‌లో కనిపించబోతున్నారని తెలియజేశారు. ఈ చిత్రానికి తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నాడు. గల్లీ సినిమా బ్యానర్‌పై వెంకటేశ్వర్ రావు దగ్గు, తిరుమల రఘు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# బాలయ్యకు తగ్గని క్రేజ్

## గంటలోనే లక్షా 56వేలకుపైగా టికెట్స్ సేల్



నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వస్తో న్న చిత్రం డాకు మహారాజ్. బాబీ దర్శకత్వం లో ఎన్ బీకే 109గా తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవు డ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. డాకు మహారాజ్ జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. విడుదలకు ఇంకా రెండు రోజులే ఉండటంతో టికెట్ బుకింగ్ అప్‌డేట్ వచ్చేసింది. డాకు మహారాజ్ టికెట్ బుకింగ్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వ్యాప్తంగా థియేటర్లలో టికెట్ బుకింగ్స్ ఇవాళ మొదలయ్యాయి. పరి మిత షోలతో బుకింగ్స్ మొదలైన గంటలోనే లక్షా 56వేలకుపైగా టికెట్స్ సేల్ అయ్యాయి. బాలకృష్ణ సినిమాకు క్రేజ్ ఎలా ఉందో ఈ వార్త మరోసారి చెప్పేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. రోనిత్ రాయ్, శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# సాయికుమార్ నాలుగు సింహాలు కాదు...

## 50 ఏళ్ల ప్రస్థానం



సాయి కుమార్ అంటే అందరికీ నాలుగు సింహాల డైలాగ్ గుర్తుకు వస్తుంది. పోలీస్ స్టోరీ సినిమాతో ఇండియన్ సినిమా హిస్టరీలో సాయి కుమార్ చెరగని ముద్ర వేసుకున్నారు. 1961 జులై 27న సాయి కుమార్ జన్మించారు. తండ్రి పి.జె.శర్మ, తల్లి కృష్ణ జ్యోతి నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారు సాయి కుమార్. తల్లి కృష్ణ జ్యోతి ఒకప్పుడు కన్నడ చిత్ర రంగంలో నటిగా సుప్రసిద్ధురాలు. అలా సాయి కుమార్‌కు కన్నడ మాతృ భాష అయింది. కానీ సాయి కుమార్ మాత్రం సౌత్ ఇండస్ట్రీపై తన మార్క్ వేశారు. సినిమాల్లోకి రాక ముందు అంటే.. సరిగ్గా 1972 అక్టోబర్ 20న తొలిసారి ముఖానికి రంగేసుకున్నారు. మయసభ నాటకంలో దుర్యోధనుడి పాత్రలో నటించారు. ఆ తర్వాత నటుడిగా వెనుదిరిగి చూసుకోలేదు. బాలనటుడిగా చిత్ర రంగ ప్రవేశం చేసిన సాయికుమార్ 'దేవుడు చేసిన పెళ్లి'తో తెరంగేట్రం చేశారు. ఆ సినిమా 1975లో జనవరి 9న రిలీజ్ అయింది. అంటే నేటికి యాభై ఏళ్లు పూర్తయ్యాయి. ఆ తరువాత బాపు దర్శకత్వం వహించిన స్నేహం సినిమాలో మంచి నటుడిగా గుర్తింపు సంపాదించుకున్నారు. సాయి కుమార్ కెరీర్‌లో ఎన్నో మరుపు రాని హిట్ చిత్రాలున్నాయి. కన్నడ, తెలుగులో ఎన్నో ఎవర్ గ్రీన్ చిత్రాల్లో ఆయన నటించారు. కన్నడలో పోలీస్ స్టోరీ తరువాత అగ్ని ఐపీఎస్, కుంకుమ భాగ్య, పోలీస్ స్టోరీ 2, లాకప్ డెత్, సర్కిల్ ఇన్స్పెక్టర్, సెంట్రల్ జైల్, మనే మనే రామాయణ తదితర చిత్రాలు బాక్సాఫీస్ ని కొల్లగొట్టాయి. ఇక తెలుగులో అమ్మ రాజీనామా, కర్తవ్యం, అంతఃపురం, ఈశ్వర్ అల్లా, జగద్గురు ఆది శంకర, ఎవడు, పటాస్, పండుగ చేస్కో, భలే మంచి రోజు, సరైనోడు, సుప్రీం, చుట్టాలబ్బాయి, జనతా గారేజ్, మనలో ఒకడు, ఓం నమో వెంకటేశాయ, జై లవకుశ, రాజా ది గ్రేట్, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా, మహర్షి, ఎస్ ఆర్ కళ్యాణమండపం, దసరా, సార్, ఇలా ఎన్నెన్నో చిత్రాల్లో నటించి మంచి పేరుని సంపాదించుకున్నారు. 2006లో సామాన్యుడు చిత్రంలోని పాత్రకు ఉత్తమ విలన్‌గా నంది అవార్డు అందుకున్నారు. 2010లో ప్రస్థానం చిత్రంలో ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు సాధించారు. సామాన్యుడు, ప్రస్థానం, రంగ్ తరంగ్ చిత్రాలలో నటనకు గాను ఫిలిం ఫేర్ అవార్డులు కైవసం చేసుకున్నారు. ప్రస్థానం సినిమాకు టీఎస్సార్-టీవీ 9 అవార్డును అందుకున్నారు. ఇక వెండితెరపైనే కాకుండా మాంచి కిక్కిచ్చే గేమ్ షో అంటూ బుల్లితెరపై 'వావ్' అనిపించుకున్నారు సాయి కుమార్.